www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

హైదరాబాద్, సంపుటి : 4 సంచిక: 219, బుధవారం 9-9-2026 ఎడిటర్ : చెంగపాంగు సైదులు పేజీలు : 6 వేల : 5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam

గణేష్ ఉత్సవాల్లో నిబంధనలు తప్పనిసరి




3 లో..

తండా వాసుల ఆరోగ్యానికి సం(పూర్ణ) రక్ష



3వ పేజీల్లో

## తాతా మధు,నవీన్‌కుమార్‌రెడ్డి

# సస్పెన్షన్



## మండలిచైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటన



స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యల కేసు..

### ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి అరెస్టు

హైదరాబాద్ :బీఆర్ఎస్‌ఎమ్మెల్సీ తాతా మధును మంగళవారం ఉదయం న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని అతని నివాసంలో పోలీసులు అరెస్టు చేశారు. ఆయనతో పాటు మరో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డిని కోకాపేటలోని ఆయన నివాసంలో అదుపులోకి తీసుకున్నారు. సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కులం పేరుతో పాటు, అసభ్య పదజాలంతో దూషించారని స్పీకర్ ఓఎస్డీ పొల్లెపల్లి వెంకటేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాతా మధుపై ఎస్సీ, మిగతా 2లో..

- మండలిలో తీర్మానం ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్‌బాబు
- మూజువాణి పద్ధతిలో ఓటింగ్ నిర్వహించిన ఛైర్మన్
- సెషన్ మొత్తానికి సస్పెండ్ చేసినట్టు ప్రకటన
- సస్పెన్షన్ ఎత్తివేయాలని ఇరువురు ఎమ్మెల్సీ డిమాండ్
- మండలి ప్రాంగణంలో గందరగోళం..
- తాతా మధును లాక్కెళ్లిన మార్షల్స్

హైదరాబాద్:శాసనసభ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యల వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సస్పెన్షన్ వేటు వేశారు. ఇద్దరినీ సస్పెండ్ చేయాలని శాసనమండలిలో మంత్రి శ్రీధర్‌బాబు తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై మూజువాణి పద్ధతిలో ఓటింగ్ నిర్వహించిన ఛైర్మన్ సెషన్ మొత్తానికి ఇద్దరు ఎమ్మెల్సీలను సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. అనంతరం మండలి వాయిదా పడింది.అంతకుముందు సభాపతి గౌరవానికి భంగం కలిగించే వ్యాఖ్యలు చేసిన తాతా మధు, నవీన్‌రెడ్డిపై క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు చేస్తూ చేసిన తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం తెలిపింది. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తీర్మానం ప్రతిపాదించారు. స్పీకర్‌పై తాతా మధు, నవీన్‌కుమార్ రెడ్డి దూషణలను సభ తీవ్రంగా ఖండిస్తోందని, సభా మర్యాదలకు విరుద్ధమైన వ్యాఖ్యలపై నిరసన తెలుపుతోందని, మహిళల ఎదుట అసభ్యకరంగా ప్రవర్తించడాన్ని ఖండిస్తోందని సభ తెలిపింది.బీఆర్ఎస్ సభ్యుల అనుచిత ప్రవర్తలను ఆ పార్టీ అధినేత కేసీఆర్ బాధ్యత తీసుకోవాలని, మిగతా 2లో..

### మహిళా సభ్యులపై దాడి చేశారు

- చర్యలు తీసుకోండి :హరీశ్‌రావు



హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. సభలో సమస్యలు చర్చించకుండా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. సబితా ఇంద్రా రెడ్డి గొంతు పిసికితే రేవంత్ రెడ్డికి కనపడలేదని, మహిళ ఎమ్మెల్యేలు ఫిర్యాదు ఇస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలు ఏమనుకుంటారోనన్న జ్ఞానం లేదా అని నిలదీశారు.రేవంత్ రెడ్డి కలియుగ దుశ్శాసనుడు అంటూ ఘాటు మిగతా 2లో..

### నా తల్లిని తిట్టారు



ఆ సంగతి మాట్లాడండి

- ఆవేశం మీకు కాదు.. నాకు ఉండాలి..
- తాతా మధుపై చర్యలు తీసుకునే అధికారమున్నా అలా చేయలేదు
- హరీశ్‌పై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆగ్రహం

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో నిన్న ఉదయం జరిగిన ఘటనలపై ఇవాళ కూడా సభలో వాగ్యుద్ధం జరిగింది. ఆవేశం మీకు కాదు.. నాకు ఉండాలి అంటూ..ఒక దశలో స్పీకర్ ప్రసాద్‌కుమార్.. హరీశ్‌రావుపై తీవ్ర ఆగ్ర హం వ్యక్తం చేశారు. రెండో రోజు సభ ప్రారంభమైన వెంటనే నల్లబ్యాడ్జీలతో భారత రాష్ట్రసమితి సభ్యులు హాజరయ్యారు. సీనియర్ మహిళా సభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిని అవమానించిన పోలీసులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని మిగతా 2లో..



## ఎర్రవల్లి ఫాంహౌజ్ వద్ద కాంగ్రెస్

# డప్పుల దండోర

### కేసీఆర్ నివాసం ముట్టడికి దళిత నాయకుల పిలుపు

### ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలకు కాంగ్రెస్ నిరసన

- తీవ్ర ఉద్రిక్తత.. భారీగా మోహరించిన పోలీసులు
- పోలీసులు, ఆందోళనకారులకు మధ్య తోపులాట
- అసెంబ్లీ నుంచి ఎర్రవల్లికి బయలుదేరిన ఎర్రవల్లికి బయల్దేరిన కేటీఆర్, హరీశ్ అరెస్ట్
- కాంగ్రెస్ శ్రేణులు కేసీఆర్ ఇంటిపైకి వెళ్లేలా ఎస్కార్ట్ ఇచ్చారన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులైందని విమర్శ

ఎర్రవల్లి:సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద డప్పుల మోతకు కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వచ్చి డప్పులు మోగిస్తూ నిరసన తెలిపేందుకు ప్రయత్నించారు. నర్సారెడ్డి ఆధ్వర్యంలో వరదరాజపూర్‌మీదుగా కేసీఆర్ ఫామ్‌హౌస్ సమీపంలోకి కాంగ్రెస్ కార్యకర్తలు దూసుకెళ్లారు. ఎక్కిడికక్కడ కాంగ్రెస్ శ్రేణులను బారికేడ్లు, రోప్ పార్టీతో పోలీసులు మిగతా 2లో..



ఎర్రవల్లి వద్ద ఉద్రిక్తత నేపథ్యంలో అక్కడికి బయలుదేరిన కేటీఆర్‌ను మార్గమధ్యంలో అరెస్టు చేస్తున్న పోలీసులు

### ఇది డైవర్షన్ పాలిటిక్స్

హామీలు అమలవుతాయంటే స్వచ్ఛందంగా అరెస్టవుతాం: కేటీఆర్

- మేము సిద్ధం, మీరు సిద్ధమా?'
- సబిత, సునీతలకు జరిగిన అమానంపై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని డిమాండ్

హైదరాబాద్ :420 హామీలు అమలు అవుతాయంటే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరం స్వచ్ఛందంగా అరెస్టు అవుతాం. మేము సిద్ధం, మీరు సిద్ధమా?' అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. "అరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయలేకపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం.. 1000 రోజుల్లో ఏం సాధించిందంటే.. అరెస్టులు, అక్రమ నిర్బంధాలు. మహిళల పట్ల గౌరవం ఉంటే నిన్న మా మిగతా 2లో..

అసెంబ్లీ వద్ద ఆందోళన..

### బీఆర్ఎస్ నేతలపై కేసులు

- కేటీఆర్, హరీశ్‌రావు సహా 14 మంది బీఆర్ఎస్ నేతలపై సైఫాబాద్ పోలీసుల వరుస కేసులు
- బీజేపీకి చెందిన 291 మందిపైనా నమోదు

హైదరాబాద్ :పోలీసులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదైంది. శాసనసభ సమావేశం సందర్భంగా అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై సైదాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. కేటీఆర్, హరీశ్‌రావు సహా 14 మంది బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదైంది. మిగతా 2లో..

బీఆర్ఎస్ ఎమ్మెల్సీల రిమాండ్‌కు నాంపల్లి కోర్టు

### నిరాకరణ

ఇరువురుని పూచీకత్తు సమర్పించాలని ధర్మాసనం ఆదేశం వార్త 2లో



### బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల బాహాబాహీ

- పరస్పరం దాడి చేసుకున్న రెండు పార్టీల కార్యకర్తలు
- బోయిన్‌పల్లి పీఎస్ వద్ద ఉద్రిక్తత

కంటోన్మెంట్ : బోయిన్‌పల్లి పీఎస్ వద్ద ఉద్రిక్తత నెల కొంది. కేటీఆర్ ఎర్రవల్లికి వెళ్తుండగా.. హకీంపేట వద్ద పో లీసులు ఆయన్ను అదుపులోకి తీసుకుని పీఎస్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకుని బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నాయి. అదే సమయంలో కాంగ్రెస్ శ్రేణులు కూడా అక్క డికి రావడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. మిగతా 2లో..

### కేసీఆరే భాద్యత వహించాలి

- అసెంబ్లీ ఘటన కాకతాళీయం కాదు..
- ఫామ్ హౌస్‌లో చేసిన కుట్రే..
- ఉపముఖ్యమంత్రి భట్టి



హైదరాబాద్ :సోమవారం తెలంగాణ అసెంబ్లీ దగ్గర జరిగిన ఘటన కాకతాళీయం కాదని.. ఫామ్ హౌస్‌లో పురుడు పోసుకున్న కుట్ర అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. స్పీకర్‌ను అవమానించటం అంటే.. ఒక వ్యక్తిని అవమానించినట్లు కాదని.. సభ మొత్తాన్ని అవమానించినట్లే అన్నారు. ఇద్దరు ఎమ్మెల్సీల తీరు అత్యంత జుగుప్సాకరంగా మిగతా 2లో..

### ప్రత్యేక ప్రాంతాలుగా అరుణాచల్, అక్సాయ్‌చిన్



అక్సాయ్‌చిన్‌కు పశ్చిమాన భారత్, తూర్పున చైనా

ఐక్యరాజ్యసమితి కొత్త మ్యాప్‌లో ప్రత్యక్షం..!?

న్యూఢిల్లీ,సెప్టెంబర్8: ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన కొత్త ప్రపంచ పటం మరోసారి చర్చనీయాంశంగా మారింది. 'కరెక్ట్ ది మ్యాప్' తీర్మానానికి భారత్ మద్దతు తెలిపిన నేపథ్యంలో వెలువడిన ఈ మ్యాప్‌లో అరుణాచల్‌ప్రదేశ్, అక్సాయ్ చిన్‌లను భారత్, చైనా వాదిస్తున్న సరిహద్దుల మధ్య ప్రత్యేక ప్రాంతాలుగా చూపించారు. అక్సాయ్‌చిన్‌ను లడఖ్‌లో భాగంగా భారత్ పేర్కొంటున్న విషయం తెలిసిందే. ఐరాస సర్వసభ్య సమావేశం తీర్మానంపై చర్చలు జరుగుతున్న సమయంలో జులై 1న ఈ మ్యా ప్‌ను తొలిసారి విడుదల చేశారు. ఇందులో అరుణాచల్‌ప్రదేశ్‌కు నాగాలాండ్‌తో ఉన్న సరిహద్దును తొలగించారు. అరుణాచల్‌ప్రదేశ్‌ను ప్రత్యేక రాష్ట్రంగా చూపిస్తూ.. పశ్చిమాన అసోం, ఉత్తరాన చైనా సరిహద్దుగా ఉన్నట్లు మ్యాప్‌లో పేర్కొన్నారు. అదే విధంగా అక్సాయ్‌చిన్‌ను కూడా ప్రత్యేక ప్రాంతంగా చూపించారు. దాని పశ్చిమ వైపు భారత్, తూర్పు వైపు చైనా సరిహద్దులు ఉన్నట్లు మ్యాప్‌లో పేర్కొన్నారు. మిగతా 2లో..

### భద్రాద్రి గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌కు ముందడుగు

ప్రతిపాదిత స్థలాలను పరిశీలించిన ఏఏఐ బృందం



2లో..

## మోదీ పర్యటనకు ముందే భద్రతా వైఫల్యం



- ప్రధాని పర్యటనలో తుపాకీ కలకలం
- పీఎంవో అధికారినంటూ ఎంట్రీకి యత్నం

ముంబై :ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముంబై పర్యటనకు ముందు బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ ( లో భద్రతా కలకలం చోటుచేసుకుంది. ప్రధాని మోదీ పాల్గొననున్న కార్యక్రమం జరిగే ప్రాంతంలో ఇద్దరు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఒకరు తాను ప్రధానమంత్రి కార్యాలయం అధికారినని చెప్పుకున్నట్లు సమాచారం. అతని వద్ద నకిలీ గుర్తింపు కార్డు, తుపాకీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అధికారిక వివరాల ప్రకారం, ముంబైలోని నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ ప్రాంగణంలో ఈ ఇద్దరిని గుర్తించారు. నకిలీ గుర్తింపు కార్డుతో ఉన్న వ్యక్తిని 24 ఏళ్ల రోహన్ పరేఖ్‌గా గుర్తించారు. అతనితో పాటు ఉన్న అంగరక్షకుడి మిగతా 2లో..



శాఖలను సమూలంగా మార్చాలని అధిష్ఠానానికి చెప్పా

### నాకు మంత్రి పదవి ఇవ్వడం అధిష్ఠానం నిర్ణయం: మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్,సెప్టెంబర్8 : తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో కేబినెట్ విస్తరణ, మంత్రుల శాఖల మార్పుపై ఊహాగానాలు షికారు చేస్తున్న వేళ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. గాంధీ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం కేబినెట్‌లో ఉన్న మంత్రుల మిగతా 2లో..

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీల రిమాండ్‌కు నాంపల్లి కోర్టు నిరాకరణ

స్పీకర్ ఓఎస్డీ పొల్లెపల్లి వెంకటేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై సైఫాబాద్ పీఎస్‌లో కేసు నమోదైంది. అనంతరం వారిని కోర్టులో ప్రవేశపెట్టగా.. న్యాయస్థానం రిమాండ్‌ను తిరస్కరించింది.

**బీఆర్ఎస్ సభ్యులు నిషేధాజ్ఞలు ఉల్లంఘించారు: హైకోర్టుకు తెలిపిన ఏజీ**
అసెంబ్లీ వద్ద సోమవారం జరిగిన ఘటనపై తెలంగాణ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులపై రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసిం ది. ఆ ఉత్తర్వులను సవరించాలని కోరింది. ఎమ్మెల్యేలను అసెం బ్లీలోకి వెళ్లకుండా అడ్డుకోవద్దని పోలీసులను హైకోర్టు ఆదేశిం చిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యేల పట్ల అనుచితంగా ప్రవర్తిం చిన వారిపై చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ ఎదుట బైఠాయించారని హైకోర్టుకు ఏజీ తెలిపారు. ప్లకార్డులు, వ్యతిరేక రాతలతో ఉన్న నల్ల టీషర్టులు ధరించి లోపలికి వెళ్లే ప్రయత్నం చేశారని.. భయానక వాతావరణం కల్పించేలా వ్యవహరించారన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగానే ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకున్నారని ఏజీ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. శాసనసభ్యులు నియమావళిని ఉల్లంఘించినందునే పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నిషేధాజ్ఞలు ఉల్లంఘించారన్నారు. విధుల్లో ఉన్న పోలీసులు, మహిళా కానిస్టేబుళ్లను నెట్టివేసి దూషించారని చెప్పారు. వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు ఉంటుంది కదా? అని హైకోర్టు ప్రశ్నించగా.. స్పీకర్ ఆదేశాలతోనే శాసనసభ్యులను పోలీసులు అడ్డుకున్నారని ఏజీ తెలిపారు.

## కేసీఆరే భాద్యత వహించాలి

ఉందన్న భట్టి.. బీఆర్ఎస్ ఇంకా భూస్వామ్య భావజాలాన్ని వీడలేదన్నారు.
ఈ వార్త చదివారా: ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు

## పోలీసు ఉద్యోగాల దరఖాస్తు గడువు పొడిగింపు

**హైదరాబాద్ :** పోలీసు ఉద్యోగాల దరఖాస్తు గడువును ప్రభుత్వం పొడిగించింది. సెప్టెంబర్ 16 సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తుకు అవకాశం కల్పించినట్లు పోలీసు నియామక మండలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీఎస్ఎల్పీఆర్బీ) 7,437 పోస్టుల భర్తీకి జులై 29న నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్‌లో పోలీస్ కానిస్టేబుల్ సివిల్(3,697) ఏఆర్(1,052), పోలీస్ కానిస్టేబుల్ (ఎస్ఏఆర్ పీపీఎల్ మెన్) 24, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్(1,380), ఫైర్ ఫైటర్(751), జైలు వార్డర్(208) పోస్టులున్నాయి. దరఖాస్తు చివరి తేదీ సెప్టెంబర్ 9గా నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ గడువును సెప్టెంబరు 16 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు 3,38,336 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోగా.. 2,88,530 మంది అభ్యర్థులు ఫీజు చెల్లించి దరఖాస్తు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లినట్టు టీఎస్ఎల్ఆర్బీ తెలిపింది. అభ్యర్థుల ఆధార్ వెరిఫికేషన్ కూడా 95 శాతానికి పైగా పూర్తయిందని పేర్కొంది. చివరి నిమిషంలో దరఖాస్తు చేస్తే సాంకేతిక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని, అభ్యర్థులు ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సూచించింది.

## మరిన్ని రూట్లలో నైట్ షిఫ్ట్ బస్సు సర్వీసులు

### తెలంగాణ రాష్ట్ర టీజీఎస్ఆర్టీసీ కీలక నిర్ణయం

హైదరాబాద్,సెప్టెంబర్8: గ్రేటర్ హైదరాబాద్‌లో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, అర్ధరాత్రి వేళల్లో ప్రజా రవాణాకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని టి.జి.ఎస్.ఆర్టీసీ ప్రారంభించిన రాత్రిపూట బస్సు సర్వీసులకు ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ప్రయాణికుల విజ్ఞప్తులు, రాత్రిపూట అధిక ట్రాఫిక్ రద్దీ, ఉద్యోగులు, విద్యార్థులు, ఇతర వర్గాల ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 2026 సెప్టెంబర్ 1వ తేదీ నుంచి గ్రేటర్ హైదరాబాద్ జోన్‌లో ఆరు ప్రధాన రూట్లలో రాత్రిపూట ప్రత్యేక బస్సు సర్వీసులను అందుబాటులోకి తెచ్చారు. అబిడ్స్, లక్డికాపూల్, కేర్ హాస్పిటల్, అన్నపూర్ణ, ఉషాకిరణ్, గుట్లబేగంపేట్, కొండాపూర్ క్రాస్ రోడ్, హాఫీజ్‌పేట్, లింగంపల్లి, రామచంద్రాపురం, బీరంగుడి మీదుగా పటాన్‌చెరు వరకు సర్వీసులు.. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభించిన ఈ రాత్రిపూట సర్వీసుల్లో కేవలం ఏడు రోజుల్లోనే 9,286 మంది ప్రయాణికులు ప్రయాణించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అర్ధరాత్రి వేళల్లో కూడా ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రజా రవాణా అందుబాటులోకి రావడంతో హైదరాబాద్ మహానగర ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.ప్రజల నుంచి మరిన్ని కొత్త రూట్లలో రాత్రిపూట బస్సు సర్వీసులు ప్రారంభించాలంటూ విజ్ఞప్తులు వస్తున్నాయని మంత్రి తెలిపారు. ప్రయాణికుల డిమాండ్లను, రద్దీని, రూట్ల అవసరాలను అధికారులు సమగ్రంగా పరిశీలించి భవిష్యత్తులో మరిన్ని ప్రధాన మార్గాల్లో థర్డ్ షిఫ్ట్ సర్వీసులను విస్తరిస్తామని వెల్లడించారు. ప్రజా రవాణాను మరింత బలోపేతం చేసి, హైదరాబాద్ నగరంలో 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండే రవాణా వ్యవస్థను దశలవారీగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## నగరంలో మరో భారీ ఫ్లైఓవర్..

### బంజారాహిల్స్ నుంచి గచ్చిబౌలి మధ్య నిర్మాణం!

### బిడ్లు స్వీకరిస్తున్నట్టు తెలిపిన అధికారులు

హైదరాబాద్,సెప్టెంబర్8:
హైదరాబాద్ నగరంలో కీలక ప్రాంతమైన ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు హెచ్ఎండీఏ ఒక కొత్త ఎలివేటెడ్ కారిడార్ నిర్మించబోతోంది. ఈ కొత్త కారిడార్‌ను బంజారాహిల్స్ నుంచి గచ్చిబౌలిలోని శిల్పా లేఅవుట్ వరకు నిర్మించనున్నారు. తాజాగా ఈ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం హెచ్ఎండీఏ టెండర్లను ఆహ్వానించింది. అర్హులైన కాంట్రాక్టర్లు ఈ నెల 22 లోపు బిడ్లు దాఖలు చేయాలని పేర్కొంది. టెండర్లు ఖరారయ్యాక నిర్మాణ పనులను ప్రారంభించనున్నారు. ఈ కొత్త కారిడార్‌ను బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి గచ్చిబౌలిలోని శిల్పా లేఅవుట్ వరకు దాదాపు 9 కిలోమీటర్ల మేర నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి హెచ్ఎండీఏ దాదాపు రూ.1,656 కోట్లు ఖర్చు చేయనుంది. ఈ కారిడార్ నిర్మాణాన్ని మొత్తం రెండు దశల్లో పూర్తి చేసేలా అధికారులు డీపీఆర్ సిద్ధం చేశారు. మొదటి దశలో ఫిలింనగర్ నుంచి శిల్పా లేఅవుట్ వరకు 5 కి.మీ మేర నిర్మాణం చేపట్టనున్నారు. ఇక రెండో దశలో కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి హకీంపేట్ కుంట వరకు 4 కి.మీ కారిడార్‌ను నిర్మించనున్నారు. ఈ కారిడార్ నిర్మాణం పూర్తయ్యాక రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దీనిపై దాదాపు ఆరు ర్యాంప్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఫిలింనగర్ రోడ్డు నం. 82 వద్ద, నార్నే రోడ్, జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 52, ఐటీసీ కోహినూర్ రోడ్, టీ-హబ్ జంక్షన్, మైండ్‌స్పేస్ వద్ద ఈ ర్యాంప్‌లను నిర్మించనున్నారు. అంతేకాదు, రాబోయే రోజుల్లో ఈ రూట్‌లో మెట్రో రైలు విస్తరణ జరిగినా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ కారిడార్‌ను డిజైన్ చేశారు.

# ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి సస్పెన్షన్

శాసనసభాపతికి కేసీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని, నిబంధనలకు అనుగుణంగా మండలి ఛైర్మన్ చర్యలు తీసుకోవాలని శాసనసభ తీర్మానం చేసింది. రాజ్యాంగపరమైన అత్యున్నత పదవిలో ఉండి కూడా అవమానం ఎదుర్కోవాల్సి రావటం బాధాకరమని దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. ఇద్దరు మండలి సభ్యులపైనా క్రమశిక్షణా చర్యలకు సిఫార్సు చేస్తూ తీర్మానించారు.

**సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ :** మండలిలో ఇద్దరు ఎమ్మెల్సీల సస్పెన్షన్‌ను బీఆర్ఎస్ సభ్యులు ఖండించారు. ఇద్దరు ఎమ్మెల్సీలను చట్ట విరుద్ధంగా సస్పెండ్ చేశారని శాసనమండలి ఆవరణలో బైఠాయించారు. తాతా మధు, నవీన్‌కుమార్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి సస్పెన్షన్ అనంతరం ప్రాంగణంలో గందరగోళం నెలకొంది. మీడియా పాయింట్‌లో తాతా మధు మాట్లాడుతుండగా మార్షల్స్ అడ్డుకున్నారు. సస్పెన్షన్ వేటు పడినందున ప్రాంగణంలో మాట్లాడవద్దని అధికారులు తెలిపారు. తాతా మధును అదుపులోకి తీసుకుని వ్యానులో తరలించారు. అనంతరం భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు బీఆర్ఎస్ఎల్పీలో ఆ పార్టీ సభ్యులు సమావేశమయ్యారు.

## నా తల్లిని తిట్టారు

బీఆర్ఎస్ సభ్యుడు హరీశ్‌రావుఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సభ్యులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే.. తిరిగి వారిపైనే అక్రమ కేసులు పెట్టారని ఆవేశంగా మాట్లాడారు. రాష్ట్రంలోని యావత్ మహిళలపై జరిగిన దాడిగా దీన్ని పరిగణిస్తున్నామన్నారు. " కలియుగ దుశ్శాసనుడిలా రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. గౌరవ సభ.. కౌరవ సభగా మారింది. ఆనాడు కౌరవులకు పట్టిన గతే రేపు.. కాంగ్రెస్ పార్టీకి పడుతుంది" అని తీవ్రంగా విమర్శించారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ జోక్యం చేసుకుని.. హరీశ్‌రావు వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపారు. "మహిళా సభ్యులంటే సభతో పాటు నాకు కూడా గౌరవం ఉంది. మీరు చెబితే నేను వినట్లేదా.. ఎందుకంత ఆవేశం. మీకు కాదు ఆవేశం.. నాకు ఉండాలి. నీ తల్లిని అనలేదు.. నా తల్లిని అన్నారు" అని భావోద్వేగానికి గురయ్యారు. సబితా ఇంద్రారెడ్డి, సునీత, కోవా లక్ష్మి పట్ల తనకు కూడా గౌరవం ఉందన్నారు. నాకున్న ఎనిమిది మంది అక్కా చెల్లెళ్లతో పాటు వారు కూడా తన సోదరీమణులేనని పేర్కొన్నారు. మహిళా సభ్యులపై దురుసు ప్రవర్తనకు సంబంధించి నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామని స్పీకర్ స్పష్టంచేశారు.

తాతా మధుపై చర్యలు తీసుకునే అధికారమున్నా అలా చేయలేదు: స్పీకర్
హైదరాబాద్: అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుపై చర్యలు తీసుకునే అధికారం తనకుందని.. కానీ తాను అలా చేయలేదని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. మీడియాతో స్పీకర్ చిట్‌చాట్ నిర్వహించారు. "శాసనసభలో సభ్యుడు కాకపోయినా తాతా మధుపై చర్యలు తీసుకునే అధికారం నాకుంది. బీఆర్ఎస్‌లాగా వెంటనే బహిష్కరించలేను. ఏదైనా ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరిస్తున్నాం. మహిళా సభ్యులపై పోలీసులు అనుచితంగా ప్రవర్తించినట్లు తేలితే చర్యలు తీసుకుంటాం. రాహుల్ గాంధీ నల్ల టీషర్ట్ వేసుకుని వెళ్లారు కానీ.. అదానీ ఫొటో పెట్టుకోలేదు. తాతా మధు వ్యవహారంలో కేసీఆర్ వచ్చి క్షమాపణ చెప్పాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. సమావేశాలకు హాజరుకావాలని ప్రతి సెషన్ ముందు ఆయన్ను కోరుతూనే ఉన్నాను. ఇవాళ నేను సభ నడపలేనని చెప్పాను. ప్యానల్ స్పీకర్‌గా కడియం శ్రీహరి సభను నడిపిస్తారు" అని గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు.

మహిళా పోలీసులపై బీఆర్ఎస్ సభ్యులు చేయి వేసి నెట్టేశారు: మంత్రి సీతక్క
తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో సోమవారం ఉదయం జరిగిన ఘటనలపై శాసనమండలిలో మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. "విధుల్లో ఉన్న మహిళా పోలీసులపై బీఆర్ఎస్ నాయకులు చేయి వేసి నెట్టేశారు. ఆ దృశ్యాలు సభ ద్వారా బయటపెట్టాలి. స్పీకర్‌ను అసభ్య పదజాలంతో దూషించి.. ఏం అనలేదని అబద్ధాలు ఆడుతున్నారు. వారికి తల్లులు లేరా? సభా మర్యాదలు పాటించకుండా అసెంబ్లీలో స్పీకర్ మీదకి వెళ్తున్నారు. వాళ్ల ప్రభుత్వంలో మమ్మల్ని పోడియం వద్దకు కూడా రానివ్వలేదు. మహిళా పోలీసులు, ఎమ్మెల్యేలు ఉండగా హరీశ్‌రావు దుస్తులు ఎలా విప్పుతారు? సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి పట్ల పోలీసులు అనుచితంగా ప్రవర్తిస్తే వారిపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని సీతక్క అన్నారు. ఈ వీడియో చూశారా: 'నా తల్లిని అన్నారు.. ఆవేశం నాకు ఉండాలి': స్పీకర్ భావోద్వేగం

స్పీకర్‌ను బెదిరించేలా బీఆర్ఎస్ సభ్యుల తీరు: శ్రీధర్‌బాబు
శాసనసభ వ్యవహారాల మంత్రి డి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... స్పీకర్‌ను బెదిరించేలా బీఆర్ఎస్ సభ్యుల తీరు ఉందన్నారు. స్పీకర్ స్థానంలో ఉన్న వ్యక్తిపై ఇలా మాట్లాడటం ఎప్పుడూ చూడలేదన్నారు. స్పీకర్‌పై బెదిరింపు ధోరణితో సభ నడవదని గుర్తించాలన్నారు. "సభలో ఇబ్బందులు ఉన్నట్లు గుర్తిస్తే స్పీకర్ చర్యలు తీసుకుంటారు. సభ అందరిది.. సభను ఎలా నడపాలో మీరు ఎలా చెబుతారు? స్పీకర్ నిర్ణయానికి వ్యతిరేకంగా ఎలా మాట్లాడుతారు. స్పీకర్ పట్ల మాట్లాడలేదు.. అలా భావిస్తే ఉప సంహరణ అంటున్నారు. బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలు వీడియోలో స్పష్టంగా కనిపించాయి. అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనలపై రికార్డులను ప్రజల ముందుంచితే స్పష్టత వస్తుంది. మహిళా సభ్యుల విషయంలో బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నా పట్టించుకోవట్లేదు. స్పీకర్ పట్ల దుర్భాషలాడిన విషయాన్ని పక్కన పెట్టాలని బీఆర్ఎస్ సభ్యులు చెబుతున్నారు. స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడితే తప్పని చెప్పాల్సిన బాధ్యత వారిపై ఉంది" అని శ్రీధర్‌బాబు అన్నారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యల పట్ల క్షమాపణలు చెప్పకుండా బీఆర్ఎస్ సభ్యులు రాజకీయం చేస్తున్నారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### మహిళా సభ్యులపై దాడి చేశారు

వ్యాఖ్యలు చేశారు. కౌరవులకు పట్టిన గతి కాంగ్రెస్?కు పడుతుందని హరీశ్? వ్యాఖ్యానించారు. బీజేపీ సభ్యులు ప్లకార్డులతో అసెంబ్లీలోకి వెళ్లారన్న హరీశ్?, దీన్నిబట్టే బడే భాయ్ చోటే భాయ్ బంధం అర్థం అవుతోందన్నారు. సీఎం చేతకాని తనం వల్ల క్రాప్ హాలిడే ఇచ్చే పరిస్థితి నెలకొందని ఆరోపించారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడతామని స్పష్టంచేశారు. "ఎవరిది అసభ్యకర భాష, ఎవరిది వికృత భాష అని ప్రజలు గమనిస్తున్నారు. కేసీఆర్ ఇంటి మీద ముఖ్యమంత్రి దాడికి ఉసిగొల్పారు. దీనిపై కేంద్రం జోక్యం చేసుకోవాలి. రేవంత్ రెడ్డి ఎప్పుడూ కేసీఆర్ చావును కోరుకుంటారు. ఎమ్మెల్యేల చేత కేసీఆర్ చావాలని మాట్లాడిస్తున్నారు. రేవంత్ రెడ్డి అండతోనే ఎమ్మెల్యే శంకర్ కేసీఆర్?పై మాట్లాడారు. శంకర్?పై కేసుపెట్టాలి, సభ్యత్వం రద్దు చేయాలి" అని అన్నారు.కాంగ్రెస్ ఆందోళనలతో, హైదరాబాద్ సహా పలు జిల్లాల నుంచి బయలుదేరిన బీఆర్ఎస్ నేతలను పోలీసులు ఎక్కడిక్కడ అరెస్టు చేశారు.

## ఇది డైవర్షన్ పాలిటిక్స్

ఎమ్మెల్యేలు సబిత, సునీతలకు జరిగిన అమానంపై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలి. నిన్న హైకోర్టు అంత స్పష్టంగా చెప్పాక కూడా ఈరోజు కావాలని ఫేక్ కేసులు పెట్టి తాతా మధు, నవీన్ రెడ్డిని అరెస్టు చేశారంటే మీకు కోర్టులు, చట్టాల పట్ల ఉన్న గౌరవం అర్థం అవుతోంది. ప్రజలు మీ డైవర్షన్ పాలిటిక్స్‌ను గమనిస్తున్నారు" అని కేటీఆర్ 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల బహాబాహీ

పీఎస్ ముందే బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు పరస్పరం దాడికి పాల్పడ్డారు. రాళ్లు, కుర్చీలు విసురుకున్నారు. పోలీసులు రంగంలోకి దిగి ఇరువర్గాలను చెదరగొట్టారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు ఎన్‌హెచ్-44పై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

## బీఆర్ఎస్ నేతలపై కేసులు...

పోలీసులపై దాడి, విధులకు ఆటంకం, బెదిరింపులు, అభ్యంతరకర వ్యాఖ్యలపై బీఎన్ఎస్ 121(1), 132, 74, 79, 351, 352, 353, 3(5) సెక్షన్ల కింద కేసు రిజిస్టర్ అయ్యింది. మహిళా పోలీసుల పట్ల అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి.మాజీ మంత్రి కేటీఆర్ పోలీసు సిబ్బంది కాలర్ పట్టుకుని లాగడం, తోసివేయడం, దాడి చేశారని ఫిర్యాదు చేశారు. కేసులు నమోదైన వారిలో కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, శంభీపూర్ రాజు, సంజయ్, విజయుడు, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మిలు ఉన్నారు. ఇప్పటికే ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ వేధింపుల కేసు నమోదైంది. స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై కులపరంగా అవమానకర వ్యాఖ్యలు చేసిన కారణంగా తాతా మధును పోలీసులు అరెస్టు చేశారు.బీజేపీకి చెందిన 291 మందిపై కేసు : సోమవారం అసెంబ్లీ ముట్టడికి వచ్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు సహా ఐదుగురు బీజేపీ నేతలపైనా కేసులు నమోదు చేశారు. బీజేపీకి చెందిన 291 మంది కార్యకర్తలు, ఆప్‌నకు చెందిన నలుగురిపై కేసులు నమోదయ్యాయి. మరోవైపు అసెంబ్లీ విధుల్లో ఉన్న పోలీసుల వాహనంపై దాడికి పాల్పడిన పలువురు బీజేపీ నాయకులపై సైఫాబాద్ పీఎస్?లో కేసు నమోదైంది. హోంగార్డు పథలవాత్ వెంకటయ్య ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. అసెంబ్లీ ఎదురుగా ఉన్న హకా భవన్ వద్ద విధి నిర్వహణలో ఉన్న సమయంలో అక్కడికి చేరుకున్న కొంతమంది బీజేపీ నాయకులు పోలీస్ ఇన్నోవా కారుపైకి ఎక్కి దాడికి పాల్పడ్డారని హోంగార్డు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి, సీసీటీవీ కెమెరాల ఆధారంగా పోలీస్ వాహనాన్ని ధ్వంసం చేసిన వారిని సైఫాబాద్ పోలీసులు గుర్తిస్తున్నారు.



## తాతా మధు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అరెస్టు

ఎస్టీ వేధింపుల చట్టం కింద కేసు నమోదు చేశారు. అరెస్టు అనంతరం తాతా మధు, నవీన్‌రెడ్డిని నారాయణగూడ పీఎస్‌కు తరలించారు.నిన్న ఉదయం అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ ప్రతినిధులకు, పోలీసులకు తోపులాట సందర్భంగా ఆ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. మధ్యాహ్నం నుంచి దీనిపై శాసనసభ ప్రత్యేకంగా సమావేశమైంది. ముఖ్యమంత్రితో సహా మంత్రులు, కాంగ్రెస్, భాజపా, ఎంఐఎం, సీపీఐ ఎమ్మెల్యేలు స్పీకర్‌పై తాతా మధు చేసిన వ్యాఖ్యలను ఖండించడంతోపాటు చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ చర్చ సందర్భంగా తీవ్ర భావోద్వేగానికి గురైన స్పీకర్ కంటతడి పెట్టారు.
న్యాయస్థానాలను ధిక్కరించడమే : శాసన సభ్యులను, మండలి సభ్యులను సభలోకి రానివ్వకుండా రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు క్రూరంగా, కర్కశంగా వ్యవహరించిన పోలీసులే నేడు ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్నట్లు తాతా మధు, నవీన్ రెడ్డిలను అరెస్ట్ చేయడం దురదృష్టకరమని హరీశ్?రావు విమర్శించారు. హైకోర్టు చెప్పినా లెక్కచేయకుండా కేసులు పెట్టి అరెస్ట్ చేయడం అంటే చట్టాన్ని, న్యాయస్థానాలను ధిక్కరించడమేనన్నారు. సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో కూడిన టీషర్ట్‌లు ధరించి అసెంబ్లీ గేటు లోపలికి వెళ్లడానికి యత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు ఆగ్రహంతో రెచ్చిపోయి స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. మరో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి కూడా పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. దీంతో ఆ ఇద్దరిపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డి నివాసాలకు వెళ్లి పోలీసులు అరెస్టు చేశారు. దీంతో పలువురు ఎమ్మెల్యేలు, బీఆర్?ఎస్? నేతలు వారి నివాసాలకు చేరుకున్నారు.

## శాఖలను సమూలంగా మార్చాలని అధిష్ఠానానికి చెప్పా

శాఖలన్నింటినీ సమూలంగా పునర్వ్యవస్థీకరించి, కొత్త శాఖలను కేటాయించాలని తాను కాంగ్రెస్ హైకమాండ్‌కు స్పష్టమైన సూచన చేసినట్లు వెల్లడించారు. పీసీసీ అధ్యక్షుడిగా తన పరిధి మేరకు పార్టీ ప్రయోజనాల కోసం ఈ సలహా ఇచ్చానని... దానిపై తుది నిర్ణయం తీసుకోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధిష్ఠానం చేతిలోనే ఉందన్నారు. ఇక తనను మంత్రివర్గంలోకి తీసుకునే అంశంపై స్పందిస్తూ... ఆ విషయాలన్నీ అధిష్ఠానం నిర్ణయానికే వదిలేశానని తెలిపారు. ప్రస్తుతం పార్టీని బలోపేతం చేసే బాధ్యత కలిగిన పీసీసీ అధ్యక్షుడిగా నిరంతరం పనిచేస్తున్నానని పేర్కొన్నారు.



## ఎర్రవల్లి ఫాంహౌజ్ వద్ద కాంగ్రెస్ డప్పుల దండోర

నిలువరించారు. దీంతో పోలీసులు, ఆందోళనకారులకు మధ్య తోపులాట జరిగింది. కొందరు కార్యకర్తలు బారికేడ్లను తోసుకుని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు అర కిలోమీటరు దగ్గర్లోకి వెళ్లి డప్పుల మోతతో నిరసన తెలిపారు. పోలీసులు స్పందించి వెంటనే నిరసనకారులను వెనక్కి తీసుకొచ్చారు. ఆందోళనకారులను అదుపు చేసే క్రమంలో పలువురు పోలీసులకు స్వల్ప గాయాలయ్యాయి. ఒక దశలో డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి బారికేడ్లు తోసుకుని ఫాంహౌస్ వైపునకు పరుగులు తీశారు. మరో వైపు మర్కుక్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు మోహరించాయి. ఫాంహౌస్ సమీపంలో రైతు దీక్ష పేరుతో బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఉదయం నుంచి ఎర్రవల్లి పరిసరాల్లో ఉద్రిక్తత కొనసాగుతోంది.

**ఎర్రవల్లికి బయల్దేరిన కేటీఆర్, హరీశ్‌రావు అరెస్ట్**
ఫామ్‌హౌస్ వద్ద పరిణామాలతో కేటీఆర్, హరీశ్‌రావు సహ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి ఎర్రవల్లికి బయల్దేరారు. బొల్లారం వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకున్నారు. హకీంపేట వద్ద కేటీఆర్, హరీశ్‌రావును నిలిపివేశారు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. కాంగ్రెస్ శ్రేణులు కేసీఆర్ ఇంటిపైకి తీసుకుపోవాలని సూచనలు ఉన్నాయా అని పోలీసులను కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ ఇంటి వైపు ఎవరూ వెళ్లకుండా చర్యలు తీసుకున్నామని, వందల మంది బలగాలు అక్కడ ఉన్నాయని పోలీసులు తెలిపారు. ఎస్కార్ట్, రోప్ పార్టీలను ఇచ్చి తీసుకుపోతున్నారని కేటీఆర్ వీడియో చూపించారు. మీపై నమ్మకం లేదు.. మా నాయకుడిని మేమే కాపాడుకోవాలి అంటూ కేటీఆర్ ముందుకు సాగారు. కాంగ్రెస్ వారిని కూడా అటువైపు వెళ్లకుండా పోలీసులు ఆపాలని సూచించారు. అనంతరం కేటీఆర్, హరీశ్‌రావు.. బొల్లారం చౌరస్తా నుంచి ఎర్రవల్లికి పాద యాత్రగా బయల్దేరారు. దీంతో కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేసి జవహర్‌నగర్, బోయిన్‌పల్లి పీఎస్‌లకు తరలించారు.

**కాంగ్రెస్ శ్రేణులు కేసీఆర్ ఇంటిపైకి వెళ్లేలా ఎస్కార్ట్ ఇచ్చారు: కేటీఆర్**

ఎర్రవల్లిలో కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద ఇవాళ చోటుచేసుకున్న పరిణామాలపై మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు యంత్రాంగం ఎస్కార్ట్, రోప్ పార్టీలను ఇచ్చి మరీ కాంగ్రెస్ శ్రేణుల్ని కేసీఆర్ ఇంటిపైకి తీసుకెళ్లిందని ఆరోపించారు. "ప్రభుత్వం ఇచ్చిన హామీల వైఫల్యంపై నిలదీస్తే మొదటి రోజు సభకు వెళ్లకుండా అడ్డుకున్నారు. మమ్మల్ని గాయపరిచి అరెస్ట్ చేశారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిని అవమానించారు. స్పీకర్‌ని మేమేదో అన్నామని సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఆయనకు ఎక్కడ, ఎలా బుద్ధి చెప్పాలో తెలంగాణ సమాజానికి తెలుసు" అని కేటీఆర్ అన్నారు.

## మోదీ పర్యటన ముందే భద్రతా వైఫల్యం

వద్ద తుపాకీ ఉన్నట్లు పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. భద్రతా సిబ్బంది తనిఖీల్లో గుర్తింపు కార్డు అనుమానాస్పదంగా కనిపించడంతో పరిశీలించగా అది నకిలీదని తేలింది. నకిలీ గుర్తింపు కార్డును ఎలా సంపాదించాడు? తాను అధికారినని ఎందుకు చెప్పుకున్నాడు? తుపాకీతో ఉన్న బాడీగార్డుతో కలిసి ప్రధాని కార్యక్రమం జరిగే ప్రదేశంలోకి ఎందుకు రావడానికి ప్రయత్నించారు? అనే అంశాలపై ముంబై క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తు చేస్తోంది. అయితే, ప్రస్తుతానికి ప్రధాని మోదీని లక్ష్యంగా చేసుకునే ఉద్దేశంతో వారు అక్కడికి వచ్చినట్లు ఎలాంటి అధికారిక సమాచారం వెలువడలేదు. ఇదిలా ఉండగా, ప్రధాని మోదీ సెప్టెంబర్ 8న సాయంత్రం 5:45 గంటల సమయంలో ముంబైలో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2026ను ప్రారంభించనున్నారు. సెప్టెంబర్ 8 నుంచి 11 వరకు జరిగే ఈ ఏడో ఎడిషన్‌లో ఫైనాన్స్ భవిష్యత్తు, ఏజెంటిక్ , టోకెనైజేషన్, క్వాంటమ్ టెక్నాలజీ, డిజిటల్ చెల్లింపులు, ఆర్థిక సమ్మిళితంపై చర్చలు జరగనున్నాయి. అంతకుముందు ప్రధాని గుజరాత్‌లోని వడోదరలో రూ.35,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, జాతికి అంకిత కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఇందులో రూ.20,700 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన వెస్ట్రన్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్‌లోని 326 రూట్ కిలోమీటర్ల మూడు కీలక విభాగాలు ఉన్నాయి.ప్రధాని ముంబై పర్యటనకు ముందు నకిలీ గుర్తింపు కార్డు, తుపాకీతో ఇద్దరు వ్యక్తులు పట్టుబడటం భద్రతా వ్యవస్థను అప్రమత్తం చేసింది. ఈ ఘటన వెనుక అసలు ఉద్దేశం ఏంటన్నది క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## భద్రాద్రి గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌కు ముందడుగు

భద్రాద్రి కొత్తగూడెం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి ముందడుగు పడింది. ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదిత స్థలాలను ఏఏఐ మల్టీ డిసిప్లినరీ సాంకేతిక బృందం పరిశీలించింది. రన్‌వే, విమానాల అప్రోచ్ ఫన్నెల్, నైట్ ల్యాండింగ్‌పై సాంకేతిక అధ్యయనం చేసింది. రేపు కూడా ఈ బృందం జిల్లాలో పర్యటిస్తుంది.భద్రాద్రి జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు వేగవంతమయ్యాయి. ప్రతిపాదిత స్థలాల సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా మల్టీ డిసిప్లినరీ సాంకేతిక బృందం రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం జిల్లాకు చేరుకుంది. సుజాతనగర్ మండలంలోని సీతంపేటలో బృందం పర్యటించి క్షేత్ర స్థాయి పరిశీలన జరిపింది. ఏఏఐ సభ్యులు భరత్ రెడ్డి, ఎండీ ఏవియేషన్ నేతృత్వంలోని సాంకేతిక బృందం ప్రతిపాదిత విమానాశ్రయ స్థలాలను పరిశీలిస్తూ భూమి లభ్యత, స్థల విస్తీర్ణం, భౌగోళిక పరిస్థితులు, విమానాల రాకపోకలకు అవసరమైన అంశాలను అధ్యయనం చేసింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ స్థలాలుగా సుజాతనగర్ మండలంలోని సీతంపేట, సుజాతనగర్, దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం, ములకలపల్లి మండలంలోని చాపరాలపల్లి, దమ్మపేట మండలంలోని దమ్మపేట, చుంచుపల్లి మండలంలోని పెనగడప ప్రాంతాలను గుర్తించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా షెడ్యూల్ ప్రకారం ఆయా ప్రాంతాల్లో స్థల పరిశీలన, సర్వే, సాంకేతిక అంశాలను పరిశీలిస్తారు.

## ప్రత్యేక ప్రాంతాలుగా అరుణాచల్, అక్సాయ్‌చిన్

ఈ మార్పులు ఎందుకు చేశారన్న దానిపై ఐరాస ఎలాంటి వివరణ ఇవ్వలేదు. జమ్మూ కశ్మీర్ విషయంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉన్న నియంత్రణ రేఖ (ఎల్ఓసీ)ని కూడా మ్యాప్‌లో చుక్కల రేఖతో చూపించారు. దీనిపై మ్యాప్ కింది భాగంలో ఐరాస వివరణ ఇచ్చింది. భారత్, పాకిస్థాన్ అంగీకరించిన జమ్మూ కశ్మీర్ ఎల్ఓసీని ఈ చుక్కల రేఖ సుమారుగా సూచిస్తుందని పేర్కొంది. జమ్మూ కశ్మీర్ తుది స్థితిపై సంబంధిత పక్షాల మధ్య ఇంకా అంగీకారం కుదరలేదని తెలిపింది. ప్రపంచంలోని ప్రాంతాలను పటాల్లో మరింత కచ్చితంగా, సమానత్వంతో చూపించాలంటూ ఆఫ్రికన్ యూనియన్ మద్దతుతో తీసుకొచ్చిన 'కరెక్ట్ ది మ్యాప్' తీర్మానాన్ని ఐరాస సర్వసభ్య సమావేశం గత వారం ఆమోదించింది. ముఖ్యంగా ఆఫ్రికా ప్రాంతాల భౌగోళిక చిత్రణను మరింత సమానంగా చూపించడమే దీని లక్ష్యం. ఈ తీర్మానం చట్టబద్ధంగా అమలు చేయాల్సినది కాదు. అయితే ప్రపంచవ్యాప్తంగా బహుళపక్ష సంస్థలు ఉపయోగించే ప్రామాణిక ప్రపంచ పటాల్లో దీనికి అనుగుణంగా మార్పులు చేసే అవకాశం ఉంది. ఆఫ్రికన్ గ్రూప్ తరఫున టోగో ఈ తీర్మానాన్ని ముం దుకు తీసుకెళ్లింది. భారత్ దీనికి మద్దతు తెలిపింది. సమాన విస్తీర్ణాన్ని ప్రతిబింబించే పటాల రూపకల్పన అనే మౌలిక సూత్రానికి మద్దతుగా తాము ఓటు వేసినట్లు భారత విదేశాంగ శాఖ తెలిపింది. ఏదైనా నిర్దిష్ట పటం, మ్యాప్ ప్రొజెక్షన్ లేదా దేశాల సరిహద్దుల చిత్రణకు ఈ తీర్మానం ఆమోదం కాదని స్పష్టం చేసింది.

## భద్రాద్రి జిల్లా టూరిజం నోడల్ అధికారిణిగా అనూష

– ఉత్తర్వులు విడుదల చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 8 (భద్రాద్రి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టూరిజం నోడల్ అధికారిణిగా జిల్లా పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న గ్రూప్ - 1 అధికారిణి అనూషకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఉత్తర్వులు విడుదల చేసారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ నిర్వహించిన సమావేశంలో పర్యాటక రంగం అభివృద్ధి చేయాలనే సంకల్పంతో భద్రాద్రి జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి కోసం అనుష ను నియమించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పర్యాటక ప్రాంతాలను గుర్తించి, ప్రణాళికలు రూపొందించి, వాటి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందిస్తూ పర్యాటక అభివృద్ధికి నోడల్ అధికారి పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రస్తుతం పర్యాటక అధికారిగా ఉన్న పరాధామ రెడ్డి జిల్లా యువజన, క్రీడల.అధికారిగా కొనసాగనున్నారు.

## ఇంట్లో విగతజీవిగా లారీ డ్రైవర్ షేక్ జాఫర్.. హత్యేనని అనుమానాలు?



**కోదాడ, సెప్టెంబర్ 8 (భద్రాద్రి న్యూస్):** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ పరిధిలోని చిలుకూరు మండల కేంద్రం చిలుకూరు లో సోమవారం ఒక లారీ డ్రైవర్ తన ఇంట్లోనే అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...చిలుకూరుకు చెందిన షేక్ జాఫర్ (37, తండ్రి: సత్తార్మియా) వృత్తిరీత్యా లారీ డ్రైవర్గా పనిచేస్తున్నాడు. సోమవారం నాడు అతడి భార్య పుట్టింటికి వెళ్లగా, తల్లి పాఠశాలలో ఆయాగా పని ముగించుకుని సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చింది. ఆ సమయంలో జాఫర్ మంచంపై విగతజీవిగా పడి ఉండటాన్ని ఆమె గమనించింది. అప్పటికే అతడు మృతి చెంది ఉన్నాడు.అయితే, మృతుడి శరీర భాగాలపై అక్కడక్కడా గాయాలు ఉండటంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు చిలుకూరు మరియు కోదాడ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతికి గల కారణాలపై దర్యాప్తు జరుపుతున్నారు. జాఫర్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతునికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు.

## తాత మధు తన ఎమ్మెల్సీ పదవికి వెంటనే రాజీనామా చెయ్యాలి

– టీడీపీ నేత డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



**భద్రాద్రిన్యూస్ మధిర :** గత సోమవారం రాష్ట్ర శాసనసభ సమావేశానికి హాజరయ్యే క్రమంలో ఏర్పడిన తోపులాట ఘర్షణ సందర్భంలో పోలీసులతో వాదనకు దిగుతూ BRS ఎమ్మెల్సీ తాత మధు, శాసనసభ గౌరవ స్పీకర్ స్థానంలో ఉన్న దళిత నేత శ్రీ గడ్డం ప్రసాద్ గారి నుద్దేశించి ఏ స్పీకర్ గాడు నన్ను ఆపమని డైరెక్టుగా చెప్పాడు? ఏ లం... కొడుకు మీకు అధికారమిచ్చాడు? అని అసభ్యంగా దుర్భాషలాడుతూ బూతులు కూస్తూ తిట్టిన వీడియో బయటకు వచ్చింది...ఇంకా ఏ రుజువులు అవసరంలేదు నిబంధనల పరమైన చట్టపరమైన చర్యలకు తలొగ్గి తాత మధురాజకీయాలు ప్రక్కనపెట్టి తన ఎమ్మెల్సీ పదవికి వెంటనే రాజీనామా చేయాలని అదే మంచిపని రామనాథం తన ప్రకటనలో హితవు పలికారు ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం..

## వైరాలో వాకింగ్ ట్రాక్ రీ క్రియేషన్స్ స్థల పరిశీలన

- వాకింగ్ ట్రాక్ రీ క్రియేషన్స్ స్థలాన్ని రెవెన్యూ అధికారులతో పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ



**వైరా, సెప్టెంబర్ 8, (భద్రాద్రి న్యూస్ ) :** వైరా నియోజకవర్గ పట్టణ మున్సిపాలిటీ ఎంపీడీవో ఆఫీసులో మంగళవారం వైరా పట్టణంలో ప్రత్యేకంగా వాకింగ్ ట్రాక్ రీ క్రియేషన్స్ స్థలాన్ని ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. వైరా పట్టణ ప్రజల ఆరోగ్యం, దారుఢ్యం, మానసిక ఉల్లాసాన్ని దృష్టిలో ఉంచుకొని, వారి అభ్యర్థనను పరిగణలోకి తీసుకున్న జిల్లా అధికారులు ఎన్నో సంవత్సరాలుగా పట్టణ ప్రజల కలలు కంటున్న వాకింగ్ ట్రాక్ స్థల సేకరణకు మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వైరా తాసిల్దార్ సురేష్ మాట్లాడుతూ అతి తొందరలో ప్రజల అవసరం దృష్టిలో ఉంచుకొని పట్టణాలు ఒక సమగ్ర వాకింగ్ రీ క్రియేషనల్ స్థలాన్ని పరిశీలించాము అని అన్నారు. దీనికి సంబంధించిన వివరాలను తొందర్లో ఏర్పాటు చేస్తామని రెవెన్యూ అధికారులు తెలిపారు. ఇప్పటికైనా వాకింగ్ రిక్రియేషనల్ స్థలం ఏర్పాటుకు, స్థలం పరిశీలించడం పట్ల చొరవ తీసుకుంటున్న మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ మురళీకృష్ణ, ఉంద్రు శ్యాంబాబు, వేముల రత్నాకర్, మున్సిపల్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి పై ముగ్గురి దాడి: కేసు నమోదు

**పాల్వంచ ,సెప్టెంబర్08 (భద్రాద్రి న్యూస్) :** పాల్వంచ టీచర్స్ కాలనీకి చెందిన మణుపూరి ప్రభాకర్ (54) ఈ నెల 7న రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో రాంనగర్లోని కనకదుర్గ బార్ వద్ద తన స్నేహితుడు విసంపల్లి మధును కలిసి తిరుగు ప్రయాణమయ్యేందుకు బయట వేచి ఉన్నాడు. ఆ సమయంలో అంబేద్కర్ సెంటర్ వైపు నుంచి వచ్చిన ముగ్గురు వ్యక్తులు అకారణంగా ప్రభాకర్ను దుర్భాషలాడుతూ విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. ?ఈ దాడిలో ప్రభాకర్ ఎడమ తలకు తీవ్ర రక్తగాయమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఎస్హెచ్ఓ తెలిపారు. ఘటన కేసు నమోదు చేసి, దాడికి పాల్పడిన వారిని గుర్తించేందుకు దర్యాప్తు వేగవంతం చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## తాతా మధుసూదన్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నిరసన



**దమ్మపేట భద్రాద్రి న్యూస్ సెప్టెంబర్ 8:** దమ్మపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ నిరసన చేపట్టాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశా కమిటీ సభ్యురాలు యేసు మణి ఆధ్వర్యంలో తాతా మధుసూదన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. దళితులను అవమానించేలా మాట్లాడిన వారిని రాజకీయంగా బహిష్కరించాలని, తక్షణమే ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు.

# గణేష్ ఉత్సవాల్లో నిబంధనలు తప్పనిసరి

- ఉల్లంఘిస్తే కఠిన చర్యలులి
- ప్రశాంత వాతావరణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలి
: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం ,సెప్టెంబర్ 8 (భద్రాద్రి న్యూస్):** ప్రజలందరూ గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో, శాంతియుత ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సూచించారు. ఉత్సవాల సందర్భంగా ప్రజల భద్రత, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

గణేష్ మండపాల నిర్వాహకులు మండపం ఏర్పాటు చేయడానికి ముందుగానే పోలీసులకు సమాచారం అందించడంతో పాటు పోలీసు శాఖ రూపొందించిన ఆన్లైన్ పోర్టల్లో మండపానికి సంబంధించిన వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా భద్రత, బందోబస్తు ఏర్పాట్లకు ఈ వివరాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

గణేష్ మండపాల ఆన్లైన్ నమోదు పోర్టల్:
**http://policeportal.tspolice.gov.in/index.htm**

ఆన్లైన్లో మండప వివరాలను నమోదు చేసి, అనంతరం దరఖాస్తు వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్లో అందజేయాలని సూచించారు. మండపాలను ప్రధాన రహదారులు, ప్రజా రవాణా మార్గాలు, అత్యవసర వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించే విధంగా ఏర్పాటు చేయరాదన్నారు. విద్యుత్ శాఖ అనుమతులతోనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని, 24 గంటలు వాలంటీర్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. గణేష్ మండపాలకు జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా డీజేలకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. పోలీసుల అనుమతితో నిబంధనలకు లోబడి పరిమిత శబ్దంతో స్పీకర్లు మాత్రమే వినియోగించాలని, రాత్రి 10 గంటల తర్వాత లౌడ్స్పీకర్లు వినియోగించరాదని తెలిపారు. చిన్నారులు, వృద్ధులు తదితరులకు ఇబ్బంది కలిగించే విధంగా పరిమితికి మించి శబ్దాలు వినియోగించరాదన్నారు. నిమజ్జనం సందర్భంగా పోలీసుల సూచనలు, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. నిర్ణీత సమయాల్లోనే నిమజ్జన శోభాయాత్ర నిర్వహిస్తూ ప్రజలు, ఇతర వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. శోభాయాత్రలో టపాసులు పేల్చడం, డీజేలు ఏర్పాటు చేయడం నిషేధమని తెలిపారు. శోభాయాత్రలో పాల్గొనే వారు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్కు ఆటంకం కలిగించే విధంగా వాహనాలను రహదారులపై నిలిపివేయరాదని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో




పోలీసుల సూచనలను పాటిస్తూ సహకరించాలని కోరారు.
గణేష్ ఉత్సవాల సందర్భంగా రౌడీషీటర్లు, సస్పెక్ట్లు, సమస్యాత్మక వ్యక్తులపై పోలీసుల నిరంతర నిఘా ఉంటుందని ఎస్పీ తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
ప్రజలకు అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తూ పోలీసు శాఖకు ప్రజలు, మండపాల నిర్వాహకులు సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# తండా వాసుల ఆరోగ్యానికి సం(పూర్ణ) రక్ష

- వైద్యం కోసం దూరం వెళ్లకుండా వారి చెంతకే కార్పొరేట్ వైద్యులు
- గిరిజనుల ఆరోగ్యానికి అండగా సర్పంచ్ లావుడ్య పూర్ణచందులాల్
- రేగళ్లపాడు తండాలో ఉచిత వైద్య శిబిరం.. 109 మందికి వైద్య సేవలు
- ఖమ్మం సాయిరాం హాస్పిటల్ సహకారంతో హెల్త్ క్యాంపు ఏర్పాటు..
- పేదల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యం.. సేవా కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన



**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 8 (భద్రాద్రిన్యూస్):** అనారోగ్యంతో బాధపడుతున్నా.. వైద్యుడిని సంప్రదించేందుకు ఆర్థిక స్థోమత లేక, ఆసుపత్రికి వెళ్లేందుకు రవాణా ఖర్చులకు లేక ఇబ్బందులు పడుతున్న పేద, గిరిజన కుటుంబాలకు 'మీ ఆరోగ్యం మా బాధ్యత' అనే భరోసా కల్పించేలా రేగళ్లపాడు తండా (పెద్ద తండా) గ్రామపంచాయతీ సర్పంచ్ లావుడ్య పూర్ణచందులాల్ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామ ప్రజలకు వైద్యం వారి గడప వద్దే అందించాలనే మానవీయ ఆలోచనతో మంగళవారం తండాలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యుల వద్దకు వెళ్లలేని వారికి వైద్యులనే గ్రామానికి రప్పించి సేవలు అందించడంతో ఈ కార్యక్రమం స్థానికంగా ప్రత్యేకతను సంతరించుకుంది. కాగా స్థానిక ప్రజానీకం సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.

**పేదల కోసం.. వైద్యం వారి ముంగిట్లోనే**

జంగాల రాజేశ్వరరావు 'సేవ్ యువర్ లివర్' ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఖమ్మం సాయిరామ్ ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగింది. వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చిన ప్రజలకు వైద్యులు పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరిస్థితిని



పరిశీలించారు. అవసరమైన వారికి వైద్య సలహాలు, తదుపరి చికిత్సకు సంబంధించిన సూచనలు అందించారు. సాధారణ ఆరోగ్య సమస్యల నుంచి ఎముకలు, కీళ్ల సమస్యలు, జీర్ణకోశ సమస్యలు, మధుమేహం, కంటి, చర్మ సంబంధిత సమస్యల వరకు వివిధ విభాగాల్లో వైద్య సేవలు అందించారు. మొత్తం 109 మంది ఈ శిబిరంలో వైద్య సేవలు పొందారు. వీరిలో 42 మంది ఎముకలు, కీళ్ల సమస్యలకు, 34 మంది సాధారణ వైద్యానికి, 12 మంది కంటి సమస్యలకు, 9 మంది జీర్ణకోశ సమస్యలకు, 7 మంది మధుమేహానికి, ఇద్దరు చర్మ సమస్యలకు, ఒకరు శస్త్రచికిత్సకు సంబంధించిన సమస్యతో వైద్యులను సంప్రదించారు.



**పేదల ఆరోగ్యానికి పూర్ణ అండ...**

తండాలోనే వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో స్థానిక పేదలు, వృద్ధులు, మహిళలు వైద్యులను సులభంగా సంప్రదించే అవకాశం పొందారు. సాధారణంగా వైద్యం కోసం పట్టణాలకు వెళ్లాల్సి వచ్చే పరిస్థితిలో గ్రామంలోనే వైద్యులు అందుబాటులోకి రావడం తమకు ఎంతో ఉపయోగపడిందని పలువురు పేర్కొన్నారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ముందస్తుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలనే అవగాహన కూడా ఈ శిబిరంతో పెరిగిందని స్థానికులు తెలిపారు. సాయిరామ్ ఆసుపత్రి తరఫున డా. సునీల్ కుమార్ జంగాల (ఎం.డి., డి.ఎం.), డా. స్వాతి జంగాల (ఎం.బి.బి.ఎస్., డి.డి.యాబ్) సహకారం అందించారు. డా. జాన్మియా, డా. తబస్సుమ్ వైద్య సేవలు అందించారు. జంగాల రాజేశ్వరరావు 'సేవ్ యువర్ లివర్' ఫౌండేషన్ డైరెక్టర్ సామ్యూల్ గెడ్డంతో పాటు నర్సులు, ఔషధ నిపుణులు, ప్రయోగశాల సాంకేతిక సిబ్బంది శిబిరంలో పాల్గొన్నారు. అలాగే కంటి వైద్యానికి సంబంధించి సైట్ సేవర్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా. కండె దేవేందర్, బృందం పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కాగా, ఆపరేషన్ అవసరం ఉన్న 7 గురిని ఖమ్మం లోని డా. అగర్వాల్ కంటి ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెడికల్ క్యాంపునకు వచ్చిన వారికి భోజన వసతి ఏర్పాటు చేశారు.

**పదవి కంటే.. ప్రజల ఆరోగ్యమే ముఖ్యం : సర్పంచ్ పూర్ణ**

సర్పంచ్గా గ్రామాభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం పూర్ణచందులాల్ సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలిచింది. గ్రామంలోని పేదలు వైద్యం కోసం ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడమే నిజమైన ప్రజాప్రతినిధి బాధ్యత అనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. గ్రామంలో ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగించి, అవసరమైన వారికి మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అభివృద్ధి అంటే కేవలం రహదారులు, భవనాలు మాత్రమే కాదని.. ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించేలా చేయడమే అసలైన అభివృద్ధి అనే భావనకు రేగళ్లపాడు తండాలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరం ప్రతీకగా నిలిచింది.

# గౌరవ సభనా.. కౌరవ సభనా..?

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అక్రమ అరెస్టులకు నిరసనగా కొత్తగూడెంలో భారీ ప్రదర్శన
- అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పణ
- కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి: ఏనుగుల రాకేష్రెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 8(భద్రాద్రి న్యూస్):** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగుల రాకేష్రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నల్లచొక్కాలు ధరించి నిరసన ర్యాలీ చేపట్టారు. కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్ నుంచి సూపర్బజార్ సెంటర్ వరకు సాగిన ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 'కాంగ్రెస్ పాలన డౌన్ డౌన్', 'సీఎం రేవంత్రెడ్డి డౌన్ డౌన్', 'ఖబడ్దార్ రేవంత్రెడ్డి' అంటూ నినాదాలు చేస్తూ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. మహిళలు సైతం నల్లచొక్కాలతో ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం కొత్తగూడెం క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏనుగుల రాకేష్రెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీ గౌరవ సభగా








కాకుండా కౌరవుల సభగా మారిందని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అక్రమంగా అరెస్టు చేసి దౌర్జన్యానికి పాల్పడిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆరోపించారు. వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీశారని విమర్శించారు. ప్రజలు బీఆర్ఎస్ వైపు ఉన్నారనే భయంతో ప్రభుత్వం వెర్రి వేషాలు వేస్తోందని అన్నారు. 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్పై సీఎం రేవంత్రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. తెలంగాణ సాధనలో కేసీఆర్ పాత్రను ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేకపోయిందని రాకేష్రెడ్డి ఆరోపించారు. ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ కార్పొరేటర్లు సింధు, తపస్వి, మధుచంద్, వీరమ్మ, సాగర్, గుణచరిత, రాంబాబు, భీమా శ్రీధర్, అనుదీప్, కొట్టి వెంకటేశ్వర్లు, శ్రీరామ్మూర్తి, విశ్వనాథం, మంతపురి రాజుగౌడ్, బాదావత్ శాంతి, సోనా హుస్సేన్, నవతన్, జగన్, మదాసి పద్మ, బట్టు మంజుల, వేమూరి శివ, అంబుల వేణుగోపాల్, డీకొండ సునీత, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

www.bhadradrinews.com
భద్రాద్రి న్యూస్
తెలుగు దినపత్రిక
Bhadradrinews Telugu Daily
Follow :
@bhadradrinews
బుధవారం
9 । సెప్టెంబర్ । 2026
www.bhadradrinews.com
epaper.bhadradrinews.com
ఖమ్మం,
భద్రాద్రి కొత్తగూడెం

# ప్రశ్నిస్తే అరెస్టులా? ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తారా?

### – మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు




**దమ్మపేట, భద్రాద్రి న్యూస్ సెప్టెంబర్ 8:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అశ్వారావుపేటలో భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. మహిళా ఎమ్మెల్యేలపై దాడులను, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అరెస్టును తీవ్రంగా ఖండించారు. అధికారులూ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని, కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి రాకపోతే రాష్ట్రవ్యాప్త ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతు, యువజన, విద్యార్థి, మహిళా విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైరా నియోజకవర్గంలోని పీహెచ్‌సీలను ఉన్నతీకరించాలి

### – మంత్రి దామోదర రాజనర్సింహకు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వినతి



**కారేపల్లి , సెప్టెంబర్ 8 (భద్రాద్రి న్యూస్ రాములు ):** వైరా నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సింగరేణి, ఏన్కూరు, జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఉన్నతీకరించాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని అసెంబ్లీ మంత్రుల ఛాంబర్‌లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా అత్యవసర వైద్య సేవల కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. సింగరేణి, ఏన్కూరు, జూలూరుపాడు పీహెచ్‌సీలను ఉన్నతీకరించడం ద్వారా ఆయా ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు అత్యవసర సేవలు మరింత సమర్థవంతంగా అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే వివరించారు. నియోజకవర్గ ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని పీహెచ్‌సీల ఉన్నతీకరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి దామోదర రాజనర్సింహను ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కోరారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

### – దాతలుగా అజ్మీర రాజేష్--అశ్విని దంపతుల సహకారం



**బజ్యాతండ, సెప్టెంబర్ 8 (భద్రాద్రి న్యూస్):** బజ్యాతండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అజ్మీర రాజేష్--అశ్విని దంపతులు అందించిన క్రీడా దుస్తులను సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించడం పట్ల దాతలు అజ్మీర రాజేష్--అశ్విని దంపతులను అభినందించారు. విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జయరాజ్, పాఠశాల ఉపాధ్యాయులు సక్రు, మంగీలాల్, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యల కలకలం సృష్టించిన బిఆర్ఎస్ పార్టీ

### – కామేపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరసన,
### – బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు దిష్టిబొమ్మ దగ్ధం



**కామేపల్లి,సెప్టెంబర్ 8 (భద్రాద్రి న్యూస్):** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నాయకుడు తాతా మధు చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను నిరసిస్తూ కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ సెంటర్ వద్ద తాతా మధు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవిలో ఉన్న దళిత వర్గానికి చెందిన స్పీకర్‌ను అవమానించడం బీఆర్ఎస్ రాజకీయ అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు.ఈ వ్యాఖ్యలు యావత్ దళిత సమాజ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాతా మధు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని,ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి నేల ముక్కుకు రాసుకోవాలని. ఆయన చేసిన తప్పుపై పోలీసులు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ?ఈ కార్యక్రమంలో , డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,టీపీసీసీ జిల్లా కార్యదర్శి ఫతే మహమ్మద్, నాయకులు తోటకూరి శివయ్య, కొమ్మినేపల్లి సొసైటీ ఛైర్మన్ ధనియాకుల హనుమంతరావు, సర్పంచులు అనురాధ,అజ్మీర చిన్ని,ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# గణేష్ మండపాల వివరాలు ముందస్తుగా నమోదు చేయాలి

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచన




**కారేపల్లి, సెప్టెంబర్ 8 (భద్రాద్రి న్యూస్ రాములు ):** 2026 గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు గణేష్ మండపాల నిర్వాహకులు తమ మండపాలకు సంబంధించిన వివరాలను ముందస్తుగా తెలంగాణ పోలీస్ అధికారిక అంతర్జాల వేదికలో నమోదు చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. గణేష్ మండపం ఏర్పాటు చేసే ప్రాంతం, నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, విగ్రహ ఏర్పాటు, ఊరేగింపు, నిమజ్జన వాహనాలు తదితర వివరాలను నిర్వాహకులు సకాలంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. మండపాల వివరాలు ముందుగానే పోలీస్ శాఖకు అందుబాటులో ఉంటే ప్రాంతాల వారీగా పోలీస్ బందోబస్తు, రవాణా నియంత్రణ, నిమజ్జన మార్గాల ప్రణాళిక, భద్రతా చర్యలను సమర్థవంతంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందని సునీల్ దత్ పేర్కొన్నారు. కారేపల్లి మండలంలోని గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులు, ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించి తమ మండపాల వివరాలను సకాలంలో నమోదు చేసుకోవాలని కోరారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తూ పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలు పాటించాలని సూచించారు.

# అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం వేళ విద్యార్థుల భారీ ర్యాలీ

### - కదలి వచ్చి కదం తొక్కిన అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు విద్యార్థులు

**కామేపల్లి, సెప్టెంబరు 8 (భద్రాద్రి న్యూస్):** చదువు ప్రగతికి మూలస్తంభమని, ఇంటింటికీ జ్ఞానదీపాలు వెలిగించి మండలంలో నూరు శాతం అక్షరాస్యత సాధించడమే లక్ష్యమని కామేపల్లి మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కామేపల్లి మండల కేంద్రంలో అజంతా మండల సమైక్య, సర్ప్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులు, మహిళలతో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.

**మారుమోగిన నినాదాలు :** స్థానిక పాఠశాలల నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ మండల కేంద్రంలోని పుర వీధుల గుండా ఉత్సాహంగా సాగింది. "చదువుతూ అభివృద్ధి చెందుదాం.. చదువుతో ఇంటింటికీ వెలుగులు నింపుదాం", "అక్షరాస్యతతోనే సుభిక్ష సమాజం సాధ్యం" అంటూ విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు చేసిన నినాదాలతో కామేపల్లి వీధులు మారుమోగాయి. ప్రతి ఒక్కరూ తమ



పిల్లలను తప్పనిసరిగా బడికి పంపాలని, నిరక్షరాస్యులుగా ఉన్న పెద్దలకు కూడా అక్షరాలు నేర్పించేందుకు శ్రీకారం చుట్టాలని కోరారు

**అధికారుల భాగస్వామ్యం:**
ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి మరింత ప్రాధాన్యం చేకూర్చారు. ర్యాలీని ఉద్దేశించి తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సోమ్‌లాల్, ఎంఈఓ వెంకట్ మాట్లాడుతూ.. విద్య ద్వారానే సమాజంలో మార్పు, ఆర్థిక ప్రగతి



సాధ్యమవుతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు సెర్ప్, మండల సమైక్యలు కృషి చేయడం అభినందనీయమని కొనియాడారు.
?ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటరామారావుతో పాటు సీసీలు చైతన్య, పుష్పకుమారి, శోభ, సరోజిని, ఉప్పలమ్మ, నాగమణి, మండల సమైక్య అధ్యక్ష, కోశాధికారులు ఉష, శ్రావణి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 10న పెన్షనర్ల చలో హైదరాబాద్ ను జయప్రదం చేయండి

**వైరా, సెప్టెంబర్ 8, (భద్రాద్రి న్యూస్) :** వైరా నియోజకవర్గ పట్టణ పెన్షనర్ల భవన్లో మంగళవారం చల్లా కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఉద్యమ సన్నాహక సమావేశంలో ముఖ్యులుగా పాల్గొన్న జిల్లా నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎం. సుబ్బయ్య, తాళ్లూరి వేణు రిటైర్డ్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాటల గారడీ చేస్తూ, ఉద్యోగ పెన్షనర్లను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని గత ప్రభుత్వం లాగానే ప్రస్తుత ప్రభుత్వం కూడా ఉద్యోగుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, అందుకే సమస్యల పరిష్కారం ఉద్యోగ హక్కుల సాధన కోసం, రాష్ట్రంలోని అన్ని సంఘాల ఆధ్వర్యంలో ఏర్పడిన జేఏసీ ఆధ్వర్యంలో జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమంలో ప్రతి ఉద్యోగి పాల్గొనాలని, అలాగే రిటైర్డ్ ఉద్యోగులంతా హైదరాబాదు రావాలని కోరారు. హక్కుల సాధన కోసం జరిగే ఉద్యమంలో పాల్గొనని వారు



ఉద్యమ ద్రోహులుగా మిగులుతారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. పూర్ణచంద్రరావు, నాయకులు సత్యనారాయణ, రమణ యాదవ్, వైరా మండల శాఖ ప్రధాన కార్యదర్శి జయశంకర్, ఆర్థిక కార్యదర్శి సామినేని వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు పైడిపల్లి సత్యనారాయణ, వైరా మండల బాధ్యులు షేక్ వలిజాన్, పెంటయ్య, జగన్నాధ రావు,



సుబ్బయ్య, సిహెచ్ ఎస్ వి ప్రసాద్, సంపూర్ణ జీవి కృష్ణారావు, సూతగాని ప్రసాద్, కోడుమూరు రవి, రాయల నాగేశ్వరరావు, సాయిబాబు, పిచ్చి రెడ్డి, షణ్ముఖ చారి, పాలకుర్తి జాన్, బుడగం దాసు, బుడిగి వెంకటేశ్వర్లు, డీ. శివరాజు, నరసింహ , ప్రకాష్ వెంకటేశ్వర్లు, గోరంట్ల కోటయ్య, కాజా మియా, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మండలానికి సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఇవ్వాలి

### – సీపీఎం మండల కార్యదర్శి కే. నరేంద్ర డిమాండ్

**కారేపల్లి, సెప్టెంబర్ 7 (భద్రాద్రి న్యూస్ రాములు ):**సింగరేణి మండలానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగు, తాగునీరు అందించాలని సీపీఎం సింగరేణి మండల కార్యదర్శి కే. నరేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు పూర్తయినా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్దం దాటినా ఏజెన్సీ ప్రాంతమైన సింగరేణి మండలానికి శాశ్వత నీటి వనరులు అందుబాటులోకి రాకపోవడం విచారకరమన్నారు.సీపీఎం సీనియర్ నాయకుడు, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ బచ్చల నంద 15వ వర్ధంతి సభ సీపీఎం పాటిమీదగుంపు శాఖ కార్యదర్శి సురభాక సర్వయ్య అధ్యక్షతన పాటిమీదగుంపులో నిర్వహించారు. ఈ సందర్భంగా కే. నరేంద్ర మాట్లాడుతూ.. మండలంలో వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉన్న గిరిజన, గిరిజనేతర, పోడు రైతులు ఇప్పటికీ వర్షాధార వ్యవసాయంపైనే ఆధారపడుతున్నారని తెలిపారు.వర్షపు నీరు, చెరువులు, కుంటలు, బోర్లు, బావులు తప్ప రైతులకు శాశ్వత సాగునీటి వనరులు లేకపోవడంతో పంటల సాగులో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి మండలంపై నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నాయని విమర్శించారు.సీతారామ ప్రాజెక్టు కాలువల నిర్మాణం కోసం రైతుల భూములను తీసుకుంటున్నప్పటికీ, ఆ కాలువల ద్వారా సింగరేణి మండలంలోని వ్యవసాయ భూములకు సాగునీరు అందకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూసేకరణ, పునరావాస చట్టం ప్రకారం న్యాయం చేయాలని, సీతారామ ప్రాజెక్టు ద్వారా మండలంలోని రైతులకు సాగునీరు అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న విద్య, వైద్యం, భూ సమస్యలపై బచ్చల నంద అనేక ప్రజా పోరాటాలు నిర్వహించారని నరేంద్ర గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యపరచి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడటమే బచ్చల నందకు అందించే నిజమైన




నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జెండాను బచ్చల బుజ్జమ్మ ఎగురవేశారు. సీపీఎం మండల కమిటీ సభ్యులు సురభాక ధనమ్మ, పార్టీ సభ్యులు బచ్చల వెంకటేశ్వర్లు, బచ్చల వంశీకృష్ణ, బానోతు లాలు, అంగడి వెంకన్న, బచ్చల బాబు, కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల వివరాల సవరణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

### - సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ పిలుపు..
### గాదెపాడులో ఎస్ఐఆర్ ప్రక్రియకు విశేష స్పందన

**కారేపల్లి , సెప్టెంబర్ 8 (భద్రాద్రి న్యూస్ రాములు ):** ఓటర్ల జాబితాలో పేర్లు, వివరాల్లో ఉన్న తప్పులను సరిచేసుకునేందుకు చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ కోరారు. ప్రతి ఓటరు తమ వివరాలను పరిశీలించుకుని అవసరమైన ధ్రువపత్రాలను సకాలంలో సమర్పించాలని సూచించారు. గాదెపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితాలో పేర్లు, ఇతర వివరాల్లో తప్పులు ఉన్న 260 మంది ఓటర్లకు గ్రామపంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం 130 మంది ఓటర్లు తమ కుల ధ్రువపత్రాలను సమర్పించి, ఆన్‌లైన్ ప్రక్రియలో భాగంగా ఫొటోలను నమోదు చేసుకున్నారు. మిగిలిన ఓటర్లు కూడా పంచాయతీ కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమానికి హాజరై అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించాలని సర్పంచ్ రంజిత్ కుమార్ కోరారు. ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు గ్రామంలో మైక్ ద్వారా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కుకు సంబంధించిన వివరాలను సరిచూసుకుని, అవసరమైన పత్రాలతో ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమానికి పీఆర్ఏఈ రాజశేఖర్ ప్రత్యేక అధికారిగా హాజరయ్యారు. జీపీ ఓ శ్రీనివాస్, కోమట్లగూడెం



పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్ నన్నెబోయిన ఉపేందర్, గ్రామ పెద్దలు, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో సమస్యలు తిష్ట.. అధికారులు స్పందించాలి

### - యూనిఫాంలు, పాఠ్యపుస్తకాల కొరతపై ఆదేర్ల వినయ్ కుమార్ ఆగ్రహం

**కారేపల్లి, సెప్టెంబర్ 8 (భద్రాద్రి న్యూస్ రాములు ):** రేలకాయపల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు, సింగరేణి మండల కార్యదర్శి ఆదేర్ల వినయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సమస్యల సర్వేలో భాగంగా నాయకులు రేలకాయపల్లి ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో నిండిపోయి అపరిశుభ్రంగా ఉన్నాయని తెలిపారు. పశువులు, పందులు సంచరిస్తుండటంతో పాటు దోమల బెడద కూడా తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నా విద్యార్థులకు యూనిఫాంలు అందలేదని, ఎనిమిదో తరగతి విద్యార్థులకు సోషల్ పాఠ్యపుస్తకం అందలేదని వినయ్ కుమార్ తెలిపారు. పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం అందడం లేదని, సరఫరా బాధ్యతలు తీసుకున్న వారు ప్రతిరోజూ అవసరమైన సరుకులు అందించడం లేదని ఆరోపించారు. లో–వోల్టేజ్ సమస్య కారణంగా ఫ్యాన్లు, విద్యుత్ దీపాలు తరచూ దెబ్బతింటున్నాయని, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.



హాస్టల్ వార్డెన్, ప్రధానోపాధ్యాయుల బాధ్యతలు ఒకే వ్యక్తి నిర్వహిస్తున్న పరిస్థితి ఉండటంతో పాఠశాల, వసతి గృహంపై పూర్తిస్థాయి పర్యవేక్షణ లేకపోతోందని అన్నారు. గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నామని చెబుతున్నప్పటికీ, ఆశ్రమ పాఠశాలలో కనీస సౌకర్యాలు లేకపోవడం బాధాకరమని వినయ్ కుమార్ అన్నారు. విద్యాశాఖ, ఐటీడీఏ అధికారులు వెంటనే పాఠశాలను సందర్శించి సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే విద్యార్థులతో కలిసి ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు దిలీప్, అనిల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు ఘన స్వాగతం

### – బీజేపీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్



**కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 08 (భద్రాద్రి న్యూస్) :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారిని కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్‌లో బీజేపీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కొత్తగూడెం విచ్చేసిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు ఆకుల నాగేశ్వరరావు, రమేష్, రాయుడు నాగేశ్వరావు, రాజమౌగిలి, అడ్వకేట్ గోపికృష్ణ, తెలం నరసింహారావు దొర, మహిళా నాయకులు యామిని, పూర్ణ, అలివేలు, హాసిని, పట్టణ నాయకులు రవి, గిరి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. బండి సంజయ్ గారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణలో మరింత విస్తృతంగా ప్రజలకు చేరాలని బీజేపీ నాయకులు ఆకాంక్షించారు.

# కొత్తగూడెం గగనతలానికి రెక్కలు. విమానాశ్రయం కలకు వేగంగా అడుగులు

**కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 08 (భద్రాద్రి న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దశాబ్దాల కల అయిన విమానాశ్రయ ఏర్పాటుపై కదలికలు వేగం పుంజుకున్నాయి. విమానాశ్రయానికి అనువైన స్థలాన్ని గుర్తించేందుకు హైదరాబాద్, ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక ఏవీఎస్ అధికారులు, సాంకేతిక నిపుణుల బృందాలు మంగళవారం జిల్లాలో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాయి. ఇప్పటికే గుర్తించిన ప్రాంతాలతోపాటు కొత్తగా మణుగూరు ప్రాంతాన్ని కూడా బృందం పరిశీలించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆయా ప్రాంతాల్లో రన్‌వే నిర్మాణానికి అనువైన భూభాగం, భౌగోళిక పరిస్థితులు, వాతావరణం, భూసేకరణ తదితర అంశాలను అధికారులు పరిశీలించారు.కేంద్ర మంత్రి మరియు ఏవియేషన్ అధికారులతో తుమ్మల చర్చలు.కొత్తగూడెం విమానాశ్రయ ఏర్పాటుపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు మరియు ఏవియేషన్ అధికారులతో సమావేశమై చర్చించారు. జిల్లాలో విమానాశ్రయం అవసరం, ప్రజల చిరకాల ఆకాంక్ష, భద్రాచలం వంటి ప్రముఖ పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులు, పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధికి విమానాశ్రయం కలిగించే ప్రయోజనాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సాంకేతిక బృందం పరిశీలన అనంతరం నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు.మిగతా స్థలాలతో పాటు మణుగూరు కూడా పరిశీలనవిమానాశ్రయ ఏర్పాటుకు గతంలో గుర్తించిన ప్రాంతాలతోపాటు తాజాగా మణుగూరు ప్రాంతాన్ని కూడా ప్రత్యేక సాంకేతిక బృందం పరిశీలించింది. ఢిల్లీ నుంచి వచ్చిన ఏవీఎస్ అధికారులు, సాంకేతిక నిపుణులు మణుగూరు పరిసరాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి విమానాశ్రయ నిర్మాణానికి ఉన్న అనుకూలతలను అధ్యయనం చేశారు. రన్‌వే నిర్మాణానికి అవసరమైన భూభాగం, భౌగోళిక పరిస్థితులు, పరిసర ప్రాంతాల స్వభావం, విమానాల రాకపోకలకు ఉన్న అవకాశాలు, భూసేకరణ తదితర అంశాలను పరిశీలించారు.ఇప్పటికే గుర్తించిన ఇతర ప్రాంతాలతో మణుగూరు ప్రాంతాన్ని కూడా సాంకేతికంగా పోల్చి చూడనున్నారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని విమానాశ్రయ ఏర్పాటుకు అత్యంత అనుకూలమైన ప్రాంతాన్ని గుర్తించనున్నారు. అనుకూలత ఉంటే ముందుకు సాంకేతికంగా అనుకూలంగా ఉన్న ప్రాంతాన్ని గుర్తించి, విమానాశ్రయ ఏర్పాటుకు తగిన చర్యలు వేగంగా చేపట్టాలని మంత్రి తుమ్మల అధికారులను కోరారు. పరిశీలన పూర్తయిన అనంతరం వారం నుంచి పది రోజుల్లో సమగ్ర నివేదికను సమర్పిస్తామని అధికారులు తెలిపారు. నివేదికలోని సాంకేతిక అంశాల ఆధారంగా తదుపరి ప్రక్రియను వేగవంతం చేసే అవకాశం ఉంది.దశాబ్దాల కలకు కొత్త ఆశలు..గతంలో గుర్తించిన కొన్ని ప్రాంతాలు సాంకేతిక




కారణాలతో అనుకూలం కాకపోవడంతో విమానాశ్రయ ప్రతిపాదనకు ఆటంకాలు ఎదురయ్యాయి. తాజాగా ప్రత్యామ్నాయ ప్రాంతాల అన్వేషణ, ప్రత్యేక సాంకేతిక బృందాల క్షేత్రస్థాయి పరిశీలనతో ప్రాజెక్టుపై మళ్లీ ఆశలు చిగురించాయి. బృందం నివేదిక సానుకూలంగా వస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయ నిర్మాణానికి తదుపరి చర్యలు చేపట్టే అవకాశం ఉంది. విమానాశ్రయం ఏర్పాటైతే భద్రాచలం పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులతోపాటు జిల్లా పారిశ్రామిక, పర్యాటక రంగాలకు మరింత ఊతం లభించనుంది.

# ప్రజాసేవే లక్ష్యంగా గుడిపూడి తిరుమల రావు

**- లండన్ నుంచి స్వగ్రామానికి.. సంపాదనలో 50 శాతం పేదల సంక్షేమానికి వినియోగిస్తానని వెల్లడి**

**కారేపల్లి, సెప్టెంబర్ 8 (భద్రాద్రి న్యూస్ రాములు ):** జన్మభూమిపై మమకారం, ప్రజల పట్ల సేవాభావంతో గేట్ కారేపల్లికి చెందిన గుడిపూడి తిరుమల రావు సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. గేట్ కారేపల్లిలో పుట్టి పెరిగిన ఆయన.. గ్రామీణ ప్రాంత ప్రజల జీవన పరిస్థితులను చిన్ననాటి నుంచే దగ్గరగా చూస్తూ వచ్చారు. ఉన్నత విద్య అనంతరం సుమారు 15 ఏళ్లపాటు లండన్‌లో వృత్తి జీవితం కొనసాగించి, స్వగ్రామానికి తిరిగి వచ్చి ప్రజాసేవ, సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. తిరుమల రావు తన విద్యాభ్యాసాన్ని గేట్ కారేపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించి, కారేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు చదువుకున్నారు. అనంతరం కారేపల్లి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను పూర్తిచేశారు. ఉన్నత విద్యలో భాగంగా సీబీఐటీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఎం.టెక్ పూర్తి చేశారు. ఉన్నత విద్య అనంతరం వృత్తిరీత్యా సుమారు 15 సంవత్సరాలు లండన్‌లో నివసించిన తిరుమల రావు.. విదేశాల్లో సుదీర్ఘకాలం పనిచేసిన అనంతరం స్వదేశానికి తిరిగి వచ్చారు. తన జన్మభూమి, ప్రాంత ప్రజలకు తనవంతు సేవ చేయాలనే ఉద్దేశంతో సామాజిక, రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.



**100కు పైగా కుటుంబాలకు ఆర్థిక సహాయం**

సింగరేణి మండలంలో ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ అవసరాలు, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొంటున్న 100కు పైగా కుటుంబాలకు నేరుగా ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. అలాగే పేద, అవసరంలో ఉన్న వెయ్యికి పైగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. గ్రామీణ యువతలో క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు రెండు మండలాల స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. యువతలో క్రీడా స్ఫూర్తి, స్నేహభావం పెంపొందించడంతో పాటు స్థానిక క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పించడమే కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు.

**సంపాదనలో 50 శాతం ప్రజల కోసమే:**

తన సంపాదనలో 50 శాతం పేద ప్రజల సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు తిరుమల రావు తెలిపారు. పేద కుటుంబాలు, విద్యార్థులు, మహిళలు, యువతతో పాటు కష్టకాలంలో ఉన్న వారికి తనకు సాధ్యమైనంత సహాయం అందించడమే తన లక్ష్యమన్నారు. "గేట్ కారేపల్లి నా జన్మభూమి. ఈ ప్రాంత ప్రజలే నా బలం. డబ్బు సంపాదించడం ఒక్కటే జీవిత లక్ష్యం కాదు. మన సంపాదనలో కొంతైనా అవసరంలో ఉన్నవారి జీవితాల్లో మార్పు తీసుకురావడానికి ఉపయోగపడాలి. అదే నాకు నిజమైన సంతృప్తి" అని తిరుమల రావు పేర్కొన్నారు.

**తండ్రి అడుగుజాడల్లో ప్రజా సేవ :** తిరుమల రావు తండ్రి గుడిపూడి నర్సయ్య 1983లో తెలుగుదేశం పార్టీలో చేరి సుమారు 35 సంవత్సరాల పాటు రాజకీయాల్లో కొనసాగారని తెలిపారు. అనంతరం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారని పేర్కొన్నారు. తండ్రి నుంచి వచ్చిన రాజకీయ అనుభవం, ప్రజలతో ఉన్న అనుబంధం, సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ తిరుమల రావు ప్రజలకు మరింత చేరువగా ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. విదేశాల్లో సుదీర్ఘకాలం వృత్తి జీవితం కొనసాగించినప్పటికీ స్వగ్రామాన్ని మరువకుండా తిరిగి వచ్చి పేదలు, అవసరంలో ఉన్న ప్రజలకు అండగా నిలుస్తున్న గుడిపూడి తిరుమల రావు సేవా కార్యక్రమాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

# గణేష్ ఉత్సవాల్లో నిబంధనలు తప్పనిసరి

**- ప్రశాంత వాతావరణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలి**

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 08 (భద్రాద్రి న్యూస్) :**
గణేష్ ఉత్సవాల్లో నిబంధనలు తప్పనిసరి.. ఉల్లంఘిస్తే కఠిన చర్యలుప్రశాంత వాతావరణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలి : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రజలందరూ గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో, శాంతియుత ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సూచించారు. ఉత్సవాల సందర్భంగా ప్రజల భద్రత, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. గణేష్ మండపాల నిర్వాహకులు మండపం ఏర్పాటు చేయడానికి ముందుగానే పోలీసులకు సమాచారం అందించడంతో పాటు పోలీసు శాఖ రూపొందించిన ఆన్‌లైన్ పోర్టల్‌లో మండపానికి సంబంధించిన వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా భద్రత, బందోబస్తు ఏర్పాట్లకు ఈ వివరాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.గణేష్ మండపాల ఆన్‌లైన్ నమోదు పోర్టల్ లో మండప వివరాలను నమోదు చేసి, అనంతరం దరఖాస్తు వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని సూచించారు. మండపాలను ప్రధాన రహదారులు, ప్రజా రవాణా మార్గాలు, అత్యవసర వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించే విధంగా ఏర్పాటు చేయరాదన్నారు. విద్యుత్ శాఖ అనుమతులతోనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని, 24 గంటలు వాలంటీర్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు.




అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. గణేష్ మండపాలకు జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా డీజేలకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. పోలీసుల అనుమతితో నిబంధనలకు లోబడి పరిమిత శబ్దంతో స్పీకర్లు మాత్రమే వినియోగించాలని, రాత్రి 10 గంటల తర్వాత లౌడ్‌స్పీకర్లు వినియోగించరాదని తెలిపారు. చిన్నారులు, వృద్ధులు తదితరులకు ఇబ్బంది కలిగించే విధంగా పరిమితికి మించి శబ్దాలు వినియోగించరాదన్నారు.నిమజ్జనం సందర్భంగా పోలీసుల సూచనలు, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. నిర్ణీత సమయాల్లోనే నిమజ్జన శోభాయాత్ర నిర్వహిస్తూ ప్రజలు, ఇతర వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. శోభాయాత్రలో టపాసులు పేల్చడం, డీజేలు ఏర్పాటు చేయడం నిషేధమని తెలిపారు.శోభాయాత్రలో మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే విధంగా వాహనాలను రహదారులపై నిలిపివేయరాదని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో పోలీసుల సూచనలను పాటిస్తూ సహకరించాలని కోరారు.గణేష్ ఉత్సవాల సందర్భంగా రౌడీషీటర్లు, సస్పెక్ట్‌లు, సమస్యాత్మక వ్యక్తులపై పోలీసుల నిరంతర నిఘా ఉంటుందని ఎస్పీ తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజలకు అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తూ పోలీసు శాఖకు ప్రజలు, మండపాల నిర్వాహకులు సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# భూముల రీ-సర్వే పనులను వేగవంతం చేయాలి

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 08 (భద్రాద్రి న్యూస్)** : భూముల రీ-సర్వే పనులను వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ అంకిత్.మూడు రోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి.రైతులు అవసరమైన పత్రాలు, భూమి హద్దులు చూపించి సహకరించాలి.పాల్వంచ మండలంలోని బోజ్యా తండా పరిధిలో చేపడుతున్న భూముల రీ-సర్వే పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బోజ్యా తండా పరిధిలోని సర్వే నంబర్ 77లో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రీ-సర్వేలో భాగంగా సర్వే అధికారులు రోవర్ పరికరాల సహాయంతో భూములను కొలుస్తున్న విధానాన్ని, క్షేత్రస్థాయిలో భూముల హద్దులను గుర్తిస్తున్న ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహిస్తున్న సర్వే ద్వారా భూముల వాస్తవ విస్తీర్ణం, హద్దులు, స్థానాన్ని ఖచ్చితంగా గుర్తించి, సంబంధిత భూ రికార్డులతో అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.బోజ్యా తండా పరిధిలో మొత్తం 458 ఎకరాల్లో భూముల రీ-సర్వే చేపట్టాల్సి ఉండగా, ప్రస్తుతం సర్వే నంబర్ 77లో 88 ఎకరాల్లో రీ-సర్వే పనులు కొనసాగుతున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటివరకు చేపట్టిన సర్వే పురోగతి, మిగిలిన భూముల్లో చేపట్టాల్సిన పనులు, సర్వేకు అవసరమైన సిబ్బంది, పరికరాల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.భూముల రీ-సర్వేలో భాగంగా ప్రతి భూ యజమానికి సంబంధించిన భూమి హద్దులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అందుబాటులో ఉన్న భూ రికార్డులతో సరిపోల్చాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సిబ్బంది సమన్వయంతో పనిచేసి, ప్రతిరోజూ నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.గ్రమంలో భూరీ-సర్వే పనులను మూడు రోజుల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సర్వే సమయంలో భూ యజమానుల నుంచి అవసరమైన వివరాలు, రికార్డులు, పత్రాలు సేకరించి, భూమి హద్దులను స్పష్టంగా గుర్తించాలని తెలిపారు. భూముల విషయంలో భవిష్యత్‌లో ఎలాంటి వివాదాలకు అవకాశం లేకుండా రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి రీ-సర్వే ప్రక్రియపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రైతుల భూపత్రాలను పరిశీలించారు. తమ భూములకు సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర అందుబాటులో ఉన్న భూ రికార్డులను సర్వే అధికారులకు అందజేయడంతో పాటు,




క్షేత్రస్థాయిలో తమ భూముల వాస్తవ హద్దులను చూపించి సర్వే ప్రక్రియకు సహకరించాలని రైతులకు సూచించారు.భూముల రీ-సర్వే పూర్తయిన అనంతరం భూముల హద్దులు, విస్తీర్ణం తదితర వివరాలు మరింత స్పష్టంగా నమోదయ్యే అవకాశం ఉన్నందున, రైతులు సర్వే బృందాలకు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. సర్వే సమయంలో ఎదురయ్యే సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ధార ప్రసాద్, సర్వేయర్లు వెంకన్న, కళ్యాణ్, లైసెన్స్ సర్వేయర్లు మధు, వంశీ, కవిత, జీపీఓ రాధా, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే కనకయ్య పాలన

**- కామేపల్లిలో జన్మదిన వేడుకల ఘనంగా**

**కేక్ కట్ చేసిన మండల కాంగ్రెస్ నాయకులు**



**కామేపల్లి,సెప్టెంబర్ 8(భద్రాద్రి న్యూస్):** ఇల్లందు నియోజవర్గం శాసనసభ్యుడు, రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్ కోరం కనకయ్య 65వ జన్మదిన వేడుకలు కామేపల్లి మండలంలో మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు,జిల్లా కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్ ముఖ్య అతిథులుగా హాజరై భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

**హామీల అమలు.. నిధుల సాధనే ధ్యేయం:**

ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ.. గతంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిన నాయకుల్లా కాకుండా,కోరం కనకయ్య ఇచ్చిన మాటకు కట్టుబడి బడుగు,బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి శ్రమిస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అత్యంత ఆప్తుడిగా ఉంటూ,మంత్రులు, ముఖ్యమంత్రి వద్ద ప్రత్యేక నిధులు తీసుకువచ్చి కామేపల్లి మండల రూపురేఖలు మారుస్తున్నారని పేర్కొన్నారు. మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు,రేషన్ కార్డులు మంజూరు చేయించడంతో పాటు తాగునీటి ఎద్దడి లేకుండా అవసరమైన చోట బోర్లు వేయించారని తెలిపారు.

**అంచలంచెలుగా రాజకీయ ప్రస్థానం:**

2014లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన కనకయ్య,ఆ తర్వాత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్‌గా, 2023లో తిరిగి ఎమ్మెల్యేగా గెలిచి శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని నాయకులు కొనియాడారు. నిరంతరం ప్రజాసేవలో తరిస్తున్న ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షుడు ధనియాకుల హనుమంతరావు, సర్పంచ్ ధరావత్ అనురాధ,ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, తోటకూరి శివయ్య, ఎస్కే రబ్బానీ పాషా, ఓబీసీ జిల్లా నాయకుడు చల్ల మల్లయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాటిబండ్ల ప్రసాద్, తురక బిక్షం, బానోతు లక్ష్మ, దేరంగుల రామారావు,బండి ఉపేందర్, జక్కంపూడి వెంకటేశ్వర్లు,మేకల లక్ష్మీనారాయణ, పగిడిపల్లి రాములు, పశువుల సంత వ్యాపారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కనకయ్య అభిమానులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో వైభవంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలు

**-- కోట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ నాయకులు**





**కామేపల్లి,సెప్టెంబర్ 8 (భద్రాద్రి న్యూస్):** ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని కామేపల్లి మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, కొత్త లింగాల వద్ద ఉన్న కోట మైసమ్మ అమ్మవారి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం వైభవంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.?ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు చేసి, పూజారులు వేద ఆశీర్వచనం అందించారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా కోరం కనకయ్య ఆయురారోగ్యాలతో, సంతోషంతో వర్ధిల్లాలని, అమ్మవారి దివ్య ఆశీస్సులు ఆయనకు ఎల్లవేళలా ఉండాలని నాయకులు ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఆయన నాయకత్వంలో ఇల్లందు నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో గింజల నరసింహారెడ్డి ప్రధాన కార్యదర్శి. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ. మద్దినేని రమేష్ బాబు జిల్లా కాంగ్రెస్ నాయకులు. రెడ బోతు గోపిరెడ్డి మండల ఉపాధ్యక్షులు. నల్లమోతు లక్ష్మయ్య మాజీ ఎంపీటీసీ సభ్యులు. ఇట్ట శ్రీనివాసరావు సర్పంచ్ కొత్త లింగాల. మాలోతు భావు సింగ్ ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్. భూక్య లక్ష్మణ్ నాయక్ జోగుగూడెం సర్పంచ్ .భూక్య బలరాం నాయక్ నెమలిపులి సర్పంచ్. కిన్నెర సుజాత నాగయ్య పాత లింగాల సర్పంచ్. నాయకులు నల్లమోతు వెంకట నరసయ్య, రాయల లక్ష్మయ్య, తో టకూరి శ్రీను, ఇమామ్, హెచ్ బ్రహ్మం, యూత్ కాంగ్రెస్ నాయకులు అజ్మీర శివ, గుగులోతు చింటూ కృష్ణ, దేవాన్ల నాగేశ్వరావు, బొందల వెంకట్ ,ఆలోతు లక్కు, బొడ్డు లక్ష్మీనారాయణ , గుగులోతు వీరన్న, బాబు నాయక్, అంబడిపూడి శ్రీనివాస్

# మిరప పంటపై రైతులకు అవగాహన

**- ముచ్చర్లలో 'రైతు పొలంబడి' ప్రారంభం**

**- హార్టికల్చర్ ఏఈ వేణు**




**కామేపల్లి సెప్టెంబర్ 8 (భద్రాద్రిన్యూస్):** మిరప సాగులో ఆధునిక సస్యరక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో 'రైతు పొలంబడి' కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బసవన్నప్ప ముఖ్య అతిథిగా హాజరై, పొలంబడి ఉద్దేశాలను రైతులకు వివరించారు. ?రాబోయే వారాల్లో నిర్వహించే శిక్షణ తరగతుల వివరాలను అధికారి ఉదయ శంకర్ తెలియజేశారు. డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి వేణు మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకుంటూ క్రమం తప్పకుండా పొలంబడికి హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దీపక్, ఉద్యానవన విస్తరణ అధికారి సత్యేంద్ర, గ్రామ పెద్దలు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by CHENGAPONGUSAIDULU,and printed at KAKATI BABU PRINTERS H No.4-10.Telagarama varam,Laximidevipally, Kothagudem -507101,Dist .Bhadradri kothagudem, Telangana. And Published At HNo. DA-416,Babu camp,chunchupalli (M), Kothagudem-507101,Dist Bhadradri kothagudem, Telangana.Editor: CHENGAPONGU SAIDULU. RNI TELTEL 2023/90682Call No.6302329046